మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
TGBIL/25/A0512
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం
18 సెప్టెంబర్ 2026
పేజీలు : 6
@mvaartanews
www.mivaartanews.com

# జెవిఆర్ కళాశాలలో ఘనంగా ఓజోన్ దినోత్సవం.







**సత్తుపల్లి సెప్టెంబర్ 17 మీ వార్త టౌన్ రిపోర్టర్:** స్థానిక జేవిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం నాడు ప్రిన్సిపల్ డా,ఎన్ గోపి అధ్యక్షతన ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఓజోన్ ప్రాముఖ్యతను తెలియజేస్తూ మన బాధ్యతను గుర్తు చేశారు. సైన్స్ క్లబ్ కో ఆర్డినేటర్ డా ఎం బాలకృష్ణ ఈ కార్యక్రమ గురించి మాట్లాడుతూ ఓజోన్ పొర దెబ్బ తినడానికి కారణమైన క్లోరో ఫ్లోరో కర్బన్స్ హాలోన్స్ గురించి వివరించి వాటి యొక్క ఉత్పత్తిని తగ్గించుకొని ఓజోన్ పొర ను కాపాడడానికి మన వంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సైన్స్ విభాగం సైన్స్ అధ్యాపకులు డా ఎం బాలకృష్ణ డా ఎస్ బాబు, డా బి వెంకటేశ్వరరావు,శ్రీ కె రవికుమార్, డాజి వీరారెడ్డి విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

# చర్లలో ఘనంగా నాయి బ్రాహ్మణ దినోత్సవ వేడుకలు.

- కులవృత్తి పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి -- నాయి బ్రాహ్మణ సంఘం డిమాండ్ తోటపల్లి రమణ.

**చర్ల సెప్టెంబర్ 17.మీ వార్త ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలో నాయి బ్రాహ్మణ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. చర్ల మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం 500/82 ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి నాయి బ్రాహ్మణులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ముందుగా కుల దైవమైన ధన్వంతరి స్వామికి నాయి బ్రాహ్మణ నాయకురాలు పంబి కుమారి జ్యోతి ప్రజ్వలన చేసి పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. జిల్లా నాయకులు గోరింట్ల వెంకటేశ్వరరావు కొబ్బరికాయ కొట్టి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. తోటపల్లి మాధవరావు రాష్ట్ర నాయకులు నాయి బ్రాహ్మణ జెండాను ఆవిష్కరించారు. సీనియర్ నాయకులు తోటపల్లి రాంబాబు సభను ప్రారంభించారు.

ఈ సందర్భంగా మండల అధ్యక్షులు తోటపల్లి రమణ మాట్లాడుతూ నాయి బ్రాహ్మణుల కులవృత్తి కేవలం జుట్టు కత్తిరించడం, గడ్డం చేయడం మాత్రమే కాదన్నారు. పూర్వకాలం నుంచి గ్రామీణ సమాజంలో వ్యక్తిగత పరిశుభ్రత, అలంకరణతో పాటు వివాహాలు, నిశ్చితార్థాలు, పండుగలు, ఇతర శుభకార్యాల్లో నాయి బ్రాహ్మణులు కీలక సేవలు అందిస్తున్నారని తెలిపారు. తాతలు, తండ్రుల నుంచి పిల్లలకు వృత్తి నైపుణ్యాలను అందిస్తూ తరతరాలుగా కులవృత్తిని కొనసాగిస్తున్నామని చెప్పారు.కులవృత్తి పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి నాయి బ్రాహ్మణుల సంప్రదాయ క్షౌరవృత్తిని ప్రభుత్వం గుర్తించి భవిష్యత్ తరాలకు అందేలా ప్రత్యేక పరిరక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. కార్పొరేట్ సెలూన్లకు సంబంధించి తగిన నిబంధనలు తీసుకురావాలని, నాయి బ్రాహ్మణుల వృత్తికి సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

నాయి బ్రాహ్మణుల కులవృత్తిని, కులాన్ని కించపరిచేలా మాట్లాడే వారిపై చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వం నిబంధనలు రూపొందించాలని కోరారు. వృత్తి నిర్వహణకు ఆర్థిక ప్రోత్సాహం కల్పించడంతో పాటు సెలూన్లు ఏర్పాటు చేసుకునేందుకు సబ్సిడీ, తక్కువ వడ్డీ రుణాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.

మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక హెయిర్ సెలూన్లు, బ్యూటీ పార్లర్లు తదితర రంగాల్లో యువతకు ఉచిత వృత్తి శిక్షణ అందించాలని కోరారు. నాయి బ్రాహ్మణ యువతకు స్వయం ఉపాధి పథకాలు, ఉపాధి అవకాశాలు కల్పించి కులవృత్తిని కొనసాగించేలా ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.

వృత్తికి గౌరవం.. కుటుంబాలకు భరోసా.

నాయి బ్రాహ్మణుల కులవృత్తికి సామాజిక గౌరవం కల్పించడంతో పాటు వృత్తిపై ఆధారపడిన కుటుంబాలకు ఆరోగ్య బీమా, ప్రమాద బీమా, ఇతర సంక్షేమ పథకాలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. నాయి బ్రాహ్మణుల కులవృత్తి కేవలం ఉపాధి మాత్రమే కాదని, తరతరాలుగా కొనసాగుతున్న సంప్రదాయమని పేర్కొన్నారు.

సట్ట సభల్లో నాయి బ్రాహ్మణుల సమస్యలపై మాట్లాడే గొంతు బలంగా వినిపించేలా రాజకీయ ప్రాతినిధ్యానికి అవకాశం కల్పించాలని నాయకులు కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు నాయి బ్రాహ్మణుల సమస్యలు, కులవృత్తి పరిరక్షణ తదితర అంశాలపై ప్రసంగించారు. అందులోని భాగంగా నాయి బ్రాహ్మణ వృద్ధులకు 60 సంవత్సరములు దాటిన వారికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు




అనంతరం నాయి బ్రాహ్మణ నినాదాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు . కార్యక్రమం అనంతరం భోజనాలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో మండల కమిటీ గౌరవ సలహాదారులు తోటపల్లి శ్రీనివాసరావు ఉపాధ్యక్షులు కోండ్రు హరీష్ ప్రచార కార్యదర్శి గోరంట్ల శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి సుంకర రాజేష్ కోశాధికారులు అయినవిల్లి శ్రీను నేదునూరి చక్రవర్తి పాల్గొనగా నాయి బ్రాహ్మణ నాయకులు, సంఘ సభ్యులు, మహిళలు, యువత, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్.





**నేలకొండపల్లి సెప్టెంబర్ 17 మీ వార్త ఆర్ సి:** నేలకొండపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ నేలకొండపల్లి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో ప్రియతమ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కేక్ కట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గం సభ్యులు చావా కిరణ్ కుమార్ హాజరుకావడం జరిగింది ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ లాంటి ప్రధానమంత్రిని ప్రపంచ దేశాలు మొత్తం కొనే ఆడుతున్నాయని విశ్వ గురువు నరేంద్ర మోడీ నాయకత్ తన భారత దేశ ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటున్నారని అన్నారు మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి లింగనబోయిన. వెంకటేశ్వర్లు మైనార్టీ మోర్చా రాష్ట్ర నాయకులు ఎస్.కె .షరీఫ్ఉద్దిన్, బిజెపి నాయకులు మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, కిసాన్ మోర్చా మండల కన్వీనర్ సూరేపల్లి జ్ఞానరత్నం, పురాణం దివాకర్, కొండ హర్షవర్ధన్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు కందరబోయిన వెంకటరమణ, సురేపల్లి అనసూర్య, తుపాకుల సంజన, రాయల మురళీకృష్ణ, పిట్టల సూరిబాబు నేలకొండపల్లి బిజెపి సోషల్ మీడియా మండల ఇంచార్జి కందరబోయిన గోపీ తదితరులు పాల్గొన్నారు.

## దండేపల్లిలో ఘనంగా విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం

**దండేపల్లి :** మండల కేంద్రంలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ ఆధ్వర్యంలో విశ్వకర్మ యజ్ఞ మహోత్స వాన్ని పురస్కరించుకుని గురువారం పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా విశ్వకర్మ భగవానుడి చిత్రపటానికి పూలమాలలు వేసి, నారికేళ సమర్పణ అనంతరం సంఘం పతాకాన్ని ఆవిష్కరించారు. భక్తులకు, గ్రామస్థులకు ప్రసాద వితరణ చేపట్టారు.



## సిద్ధారంలో పోషణ మాసం కార్యక్రమం.



**సత్తుపల్లి సెప్టెంబర్ 17 మీ వార్త అర్ సి:** సత్తుపల్లి ప్రాజెక్టు పరిధిలోని సత్తుపల్లి సెక్టార్ సిద్ధారం అంగన్వాడీ కేంద్రంలో గురువారం పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. సీడీపీఓ సత్యవతి మాట్లాడుతూ ప్రతిరోజూ తీసుకునే ఆహారంలో మాంసకృతులు సమృద్ధిగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. చిరుధాన్యాలు, కూరగాయలు, ఆకుకూరలను ఆహారంలో భాగంగా చేసుకోవాలని, సీజనల్ పండ్లను తీసుకోవాలని తెలిపారు. జంక్ ఫుడ్స్‌కు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన పోషకాహారాన్ని తీసుకోవడం ద్వారా గర్భిణీలు, బాలింతలు, పిల్లలు ఆరోగ్యంగా ఉండవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్‌వైజర్ వి. సుజాత, ఏఎన్ఎం రత్నకుమారి, అంగన్వాడీ టీచర్లు కృష్ణకుమారి, శ్రావణ సంధ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోరుకొండలో వైద్య శిబిరం.

- 35 మందికి వైద్య పరీక్షలు.. జలుబు, దగ్గు బాధితులకు మందుల పంపిణీ..



**చర్ల సెప్టెంబర్ 17 మీ వార్త ప్రతినిధి:** సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గోరుకొండ గ్రామంలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ సందీప్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ శిబిరంలో గ్రామస్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను అందజేశారు. శిబిరంలో మొత్తం 35 మంది సాధారణ వైద్య సేవలు పొందారు. దగ్గు, జలుబుతో బాధపడుతున్న వారికి మందులు అందించారు. జ్వరంతో బాధపడుతున్న వారు ఎవరూ లేరని సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. డ్రమ్ములు, కూలర్లు, కుండీలు, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు తదితర వాటిలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. దోమల వృద్ధికి కారణమయ్యే నీటి నిల్వలను తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సహాయకురాలు ఐ. దీప్తిమౌనిక, ఆరోగ్య సహాయకుడు పి. సుబ్బారావుతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## కుంచపర్తిలో ఘనంగా పోషణ మాసం కార్యక్రమం.



**సత్తుపల్లి సెప్టెంబర్ 17 మీ వార్త అర్ సి:** సత్తుపల్లి ప్రాజెక్టు పరిధిలోని కుంచపర్తి గ్రామపంచాయతీ కుంచపర్తి-2 అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. సత్తుపల్లి సీడీపీఓ బి. సత్యవతి ఆధ్వర్యంలో, గ్రామ సర్పంచ్ స్పందన రాకేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తక్కువ ఖర్చుతో అధిక పోషక విలువలు కలిగిన వివిధ ఆహార పదార్థాలను తయారు చేసి ప్రదర్శించారు. మనిషి ఆరోగ్యంగా జీవించేందుకు అవసరమైన పోషకాహారం, ఆహారంలోని పోషక విలువలు కోల్పోకుండా వండే విధానం గురించి సీడీపీఓ సత్యవతి వివరించారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు తీసుకోవాల్సిన పోషకాహారంపై అవగాహన కల్పించారు.అనంతరం నలుగురు గర్భిణీ స్త్రీలకు సీమంతం కార్యక్రమాన్ని నిర్వహించి, గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోషకాహారం గురించి సూచనలు అందించారు. అలాగే నలుగురు చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో సెక్టార్ సూపర్‌వైజర్ గంగాజలం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లాల్ మహమ్మద్, ఉపాధ్యాయులు ఐ. చిన్న వెంకటేశ్వరరావు, ఏఎన్ఎం అరుణకుమారి, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, అంగన్వాడీ టీచర్లు రత్నకుమారి, వాణి, ఆయాలు కనకమ్మ, సుజన, గ్రామ పెద్దలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## పోషక విలువలు కలిగిన ఆహారం తో పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం

- నెమలిపురి సర్పంచ్ భూక్య బలరాం



**కామేపల్లి, సెప్టెంబర్ 17 మీ వార్త ప్రతినిధి :** పిల్లల సంపూర్ణ ఆరోగ్యానికి పోషకాహారం ఎంతగానో దోహదపడుతుందని కామేపల్లి మండలం నెమలిపురి సర్పంచ్ భూక్య బలరాం నాయక్ అన్నారు. పోషణ మాసం సందర్భంగా గురువారం నెమలిపురి అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో సర్పంచ్ పాల్గొని ప్రసంగించారు.పిల్లలకు మంచి ఆహారం అందించాలని, కార్బోహైడ్రేట్స్, ఐరన్, కాలుష్యం వంటి మంచి ఆహారం కలిగిన ఆకుకూరలు ,పళ్ళు, చిరుధాన్యాలు ఇవ్వాలని కోరారు.అంగన్వాడి సెంటర్ లలో అందిస్తున్న పోషకాహారం,సౌకర్యాలను గర్భిణులు,పిల్లలు,తల్లులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రాజేందర్, ఇన్చార్జ్ హెడ్మాస్టర్ నునావత్ వెంకన్న,అంగన్వాడి టీచర్లు పద్మ, కవిత,పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## చర్లలో ఘనంగా తెలంగాణ విమోచన వేడుకలు

**చర్ల, సెప్టెంబర్ 17: మీ వార్తా ప్రతినిధి** :భారతీయ జనతా పార్టీ చర్ల మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ విమోచన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో భాజపా జిల్లా కార్యవర్గ సభ్యులు గునూరి రమణ జాతీయ జెండాను ఆవిష్కరించారు.



ఈ సందర్భంగా గునూరి రమణ మాట్లాడుతూ.. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో దేశంలో అనేక చిన్న చిన్న సంస్థానాలు ఉండేవని, వాటిలో హైదరాబాద్ సంస్థానం ఒకటని తెలిపారు. హైదరాబాద్ సంస్థానంలో రజాకార్ల పాలనలో ప్రజలపై అనేక హింసాత్మక చర్యలు జరిగాయని పేర్కొన్నారు. ప్రజలకు విముక్తి కల్పించేందుకు అప్పటి భారత హోంశాఖ మంత్రి, ఉక్కు మనిషిగా పేరొందిన సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ ఆధ్వర్యంలో భారత సైన్యం చర్యలు చేపట్టి రజాకార్లను ఓడించిందన్నారు. అనంతరం హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బి.సందీప్, జిల్లా ఎస్టీ మోర్చా కార్యవర్గ సభ్యులు నూప లక్ష్మణ్, పర్సిక నవీన్, వెంబడి హరినాథ్, రమేష్, పరమేష్, ఆనంద్, పర్సిక వినయ్, శ్రీనివాస్‌రావు, రామారావు, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## మామిడిగూడెంలో వైద్య శిబిరం.. 51 మందికి వైద్య పరీక్షలు.

**చర్ల సెప్టెంబర్ 17 మీ వార్త ప్రతినిధి:** సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మామిడిగూడెం గ్రామంలో గురువారం వైద్యాధికారి డాక్టర్ సందీప్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరై వైద్య సేవలు పొందారు. శిబిరంలో మొత్తం 51 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. దగ్గు, జలుబుతో బాధపడుతున్న వారికి అవసరమైన మందులు అందించారు. రక్తపోటు, మధుమేహ పరీక్షలు నిర్వహించారు. జ్వరం ఉన్న వారికి వైద్య పరీక్షలు చేసి అవసరమైన రక్త పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. మొత్తం ముగ్గురికి జ్వరం ఉన్నట్లు గుర్తించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది గ్రామస్తులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. నీటిని తప్పనిసరిగా కాచి చల్లార్చిన తర్వాత మాత్రమే తాగాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సందీప్, బహుళ ఆరోగ్య విస్తరణ వైద్య సిబ్బంది పి. పార్వతి, ఆరోగ్య సహాయకుడు టి. వేణు తదితరులు పాల్గొన్నారు.
వైద్య చికిత్సలకు భరోసా ఆపన్నులకు అండగా సిఎంఆర్‌ఎఫ్.

## లబ్ధిదారులకు 2.24 లక్షల సీఎం సహాయ నిధి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు.

**భద్రాచలం సెప్టెంబర్ 17 మన మీ వార్త:** భద్రాచలం నియోజకవర్గంలో వైద్య చికిత్సల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి (సి ఎన్ ఆర్ ఎఫ్) ద్వారా మంజూరైన 2,24,000/- విలువైన చెక్కులను ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు గారు లబ్ధిదారులకు అందజేశారు.



చెక్కుల వివరాలు:
షేక్ హైమద్ --- ?22,000/-
పాలడుగు భద్రమ్మ --- ?60,000/-
పొన్నకంటి ప్రదీప్ --- ?22,000/-
దొంతు రాజమణి --- ?60,000/-
శ్రీధర సర్వేశ్వరరావు --- ?60,000/-
మొత్తం: ?2,24,000/-

వైద్య ఖర్చులతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎంఆర్‌ఎఫ్ ఆర్థిక సహాయం ఎంతో భరోసానిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమానికి ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రత్నం రమాకాంత్, భీమవరపు వెంకటరెడ్డి, మామిడి పుల్లారావు, కంప్యూటర్ ఆపరేటర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## చలో భద్రాచలం ఆదివాసీ మార్చ్‌ను జయప్రదం చేయాలి: తుడుందెబ్బ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్

**చర్ల సెప్టెంబర్ 17 మీ వార్త ప్రతినిధి:** సెప్టెంబర్ 21న తలపెట్టిన "చలో భద్రాచలం" ఆదివాసీ మార్చ్‌ను విజయవంతం చేయాలని కోరుతూ చర్ల మండలంలో తుడుందెబ్బ బృందం విస్తృత ప్రచారం ప్రారంభించింది. తుడుందెబ్బ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్ నేతృత్వంలో ఈ ప్రచారం ఊపందుకుంది. ఈ సందర్భంగా చర్ల మండలంలోని పలు గ్రామాల్లోని పంచాయతీ సర్పంచ్‌లను తుడుందెబ్బ బృందం నేరుగా కలిసి మాట్లాడింది. ఆదివాసీ సమాజానికి జరుగుతున్న నష్టాలను వారికి వివరించి, మండలంలోని సర్పంచ్‌లందరూ ఏకమై ఆదివాసీ ఉద్యమం వైపు నిలవాలని పిలుపునిచ్చారు. ప్రధాన డిమాండ్లు మరియు పిలుపు పేసా చట్టం అమలు: 1996 పేసా చట్టాన్ని క్షేత్రస్థాయిలో పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఫారెస్ట్ అధికారుల ఆగడాల కట్టడి: అటవీ అధికారుల వేధింపులను, ఆగడాలను సమర్థవంతంగా ఎదుర్కొంటూ జాతి పక్షాన నిలబడాలని సర్పంచ్‌లను కోరారు. యువత భాగస్వామ్యం: నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున "చలో భద్రాచలం" మార్చ్‌కు తరలివచ్చేలా సర్పంచ్‌లు బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈ ప్రచార కార్యక్రమంలో పెద్దిపల్లి సర్పంచ్ కణితి రామకృష్ణ, ఆర్.కొత్తగూడెం సర్పంచ్ తుర్రం రవికుమార్, కుర్నాపల్లి సర్పంచ్ శ్యామల తిరుపతి, తుడుందెబ్బ మండల సహాయ కార్యదర్శి తాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# అప్పలనరసింహాపురంలో పెను విషాదం.

- పిల్లలకు విషమిచ్చి రైతు ఆత్మహత్య.. తండ్రి,కూతురు మృతి.
- కుమారుడు పరిస్థితి విషం.
- కన్నీటి తీరమైన అప్పల నరసింహాపురం.
- తండ్రి,కూతురి మృతదేహాల వద్ద గుండెలు పగిలే రోదనలు.

**నేలకొండపల్లి సెప్టెంబర్17 మీ వార్త ఆర్ సి:** నేలకొండపల్లి మండలం అప్పలనరసింహాపురం గ్రామంలో జరిగిన. విషాద ఘటన పుసులూరి శ్రీనివాసరావు (44) అప్పలనరసింహాపురం గ్రామానికి చెందిన రైతు.ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ఎన్టీఆర్ జిల్లాలోని గండ్రాయి గ్రామంలో పొలాన్ని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నారు. బుధవారం ఉదయం ఆయన తన కూతురు లాస్య (14), పదేళ్ల, కుమారుడు నిఖిల్ లతో కలిసి బైక్‌పై గండ్రాయిలోని తన కౌలు పొలం వద్దకు వెళ్లారు.అక్కడ కూల్ డ్రింక్‌లో పురుగుల మందు కలిపి ఇద్దరు పిల్లలకు తాపించి, తాను కూడా తాగారు.సమాచారం చేరడం పురుగుల మందు తాగిన వెంటనే శ్రీనివాసరావు తన బావమరిదికి ఫోన్ చేసి,తాను విషం తాగానని చెప్పి వెంటనే ఫోన్ స్విచ్ ఆఫ్ చేశారు.దీంతో ఆందోళన చెందిన బంధువు వెంటనే గ్రామస్తులను మరియు పోలీసులను అప్రమత్తం చేశారు.



బంధువులు ఆ ఊరు స్థానికులు,పోలీసులు కలిసి గాలింపు చర్యలు చేపట్టి, గండ్రాయి పొలంలో ఉన్న ముగ్గురినీ గుర్తించి వెంటనే ఖమ్మంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అయితే, ఆసుపత్రిలో చేరిన 15-20 నిమిషాల వ్యవధిలోనే శ్రీనివాసరావు చనిపోగా,కొద్దిసేపటికే కూతురు లాస్య కూడా ప్రాణాలు కోల్పోయింది.

**ప్రస్తుత పరిస్థితి**
కుమారుడు నిఖిల్ పరిస్థితి అత్యంత విషమంగా మారడంతో మెరుగైన వైద్యం కోసం అతడిని హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.శ్రీనివాసరావు ఈ తీవ్ర నిర్ణయం తీసుకోవడానికి గల ఖచ్చితమైన కారణాలు ఇంకా పూర్తిగా తెలియరాలేదని, పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై స్థానిక పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలి.





- సీపీఎం మండల కమిటీ నాయకులు.

**చర్ల సెప్టెంబర్ 17 మీ వార్త ప్రతినిధి:** భూమి, భుక్తి, విముక్తి కోసం చాకలి ఐలమ్మ సాగించిన వీరోచిత పోరాట స్ఫూర్తితో నేటి ప్రజా సమస్యలపై ఐక్యంగా ఉద్యమించాలని సీపీఎం మండల కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. పేదలు, రైతులు, వ్యవసాయ కార్మికులు, మహిళల హక్కుల కోసం పోరాటాలను మరింత బలోపేతం చేయాలని అన్నారు. చర్లలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో గురువారం చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ కార్యక్రమం నిర్వహించారు. సీపీఎం మండల కమిటీ నాయకులు నవీన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు చింతూరు వెంకటరావు, మండల కార్యదర్శి మచ్చా రామారావు, మండల నాయకులు పొదుపుగంటి సమ్మక్క, బందెల చంటి, వరదల వరలక్ష్మి, నవీన్, శ్యామల, చంద్రం, తెలంగాణ రైతు సంఘం చర్ల మండల కార్యదర్శి నల్లగట్ల మూర్తి పాల్గొని మాట్లాడారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సామాజిక అసమానతలు, దోపిడీ, అణచివేతకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ చూపిన ధైర్యం, తెగువ తెలంగాణ ప్రజా ఉద్యమాలకు చిరస్మరణీయ స్ఫూర్తిగా నిలిచాయని అన్నారు. పేదలు, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె సాగించిన పోరాట చరిత్రను నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న భూమి, ఉపాధి, విద్య, వైద్యం, ఇళ్లు, పెన్షన్లు, రైతుల సమస్యలపై ప్రభుత్వాలు బాధ్యతగా స్పందించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఐక్య పోరాటాలను విస్తృతం చేయాలని పిలుపునిచ్చారు. చాకలి ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజలను సంఘటితం చేస్తూ గ్రామస్థాయి నుంచి ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేస్తామని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కట్టాం స్పందన, శ్యామల, కాంతయ్య, ముత్తయ్య, పర్సిక ఆదిలక్ష్మి, భోడిక ధనలక్ష్మి, కుంజా సమ్మక్క, రాధా, పండా లక్ష్మీకాంత్, రాజేష్, పర్సిక జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు భాషా సంస్కృతిసంప్రదాయాన్ని కాపాడాల్సిన అవశ్యకత ఎంతైనా ఉన్నది

- మహోన్నతమైన కార్యక్రమాన్నినిర్వహిస్తున్న భద్రాచలం డాక్టర్ పాల్ రాజ్ ఇంజనీరింగ్ కాలేజీ యాజమాన్యం అభినందనీయులు
- ఎస్. కే.షాబీర్ పాష జిల్లా సిపిఐకార్యదర్శి

**కొత్తగూడెం సెప్టెంబర్ 17 మీ వార్త ఆర్ సి :** శ్రీ శ్రీ కళావేదిక 176వ జాతీయ అంతర్జాతీయ కవి సమరం నిర్వహిస్తున్న సీఈవో కత్తి మండల్ ప్రతాప్ కుమార్ జాతీయ అధ్యక్షురాలు శ్రీమతి ఈశ్వరి భూషణం,జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్" టీ.పార్థసారథి గారలు ఎంతో వ్యాయాప్రాయాసాల కోర్చి తెలుగు భాషను సంస్కృతిని రక్షించి తెలుగు కవుల ఉన్న ప్రోత్సహించే విధానం అభినందనీయం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ కే షాబీర్ పా ష అన్నారు, దేశంలో ఆంగ్ల భాషకు విపరీతమైన క్రేజీ పెరిగిపోయినదని కేజీ టు పీజీ వరకు ఆంగ్ల మాధ్యమాలలోనే విద్యాభ్యాసం కొనసాగుతున్నదని
నేడు చిత్ర పరిశ్రమలలో ఆంగ్ల భాషకు ఎక్కువగా ప్రాధాన్యత సంతరించుకుంటున్నదని అలాంటి ప్రమాదం నుండి తెలుగు భాష తెలుగు సంస్కృతిని రక్షించుకోవాల్సిన బాధ్యత సాహితీ వేత్తలకు కళాకారులకు కవులపై ఉన్నదని భారత కమ్యూనిస్టు పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్. కే.షాబీర్ పా ష అన్నారు,
సెప్టెంబర్ 17 తెలంగాణ రాష్ట్రం భారతదేశం లో విలీనమై 78 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా తెలంగాణ విలీన దినోత్సవం కొత్తగూడెం శేషగిరి భవన్లో అత్యంత వైభవంగా జరిగిన కార్యక్రమంలో శ్రీ శ్రీ కళావేదిక భద్రాద్రి కవిత పండుగ 176వ జాతీయ ద్వీశతాధిక సమ్మేళనం ఈనెల 20 తారీకున ఆదివారం నాడు ఉదయం 10 గంటలకు డాక్టర్ బాలరాజ్ ఇంజనీరింగ్ కాలేజీ భద్రాచలం ప్రాంతంలో గల యాటపాక లో ప్రారంభమయ్యే కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ కవులు కళాకారులు తెలుగు ప్రాధాన్యతను వివరిస్తూ అనేకమైన కవితలు పాటలు వ్రాసి జనంలోకి తీసుకుపోవాల్సిందిగా ఈ సందర్భంగా సాబీర్ పాషా



అన్నారు, అనంతరం షాబీర్ పాషతో కలిసి శ్రీ శ్రీ కళావేదిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ నజీర్, కార్యదర్శులు తూముల శ్రీనివాస్ మమ్మద్ ముస్తఫా
గార్లతోపాటు సిపిఐ నాయకులు కంచర్ల జమలయ్య ఫయిం దాదా, భూక్యా శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, చంద్రగిరి శ్రీనివాస్ గని గండ్ల వీరస్వామి, దూడల బుచ్చయ్య, మండల రాజేశ్వరరావు, తదితరులు గోడ ప్రతులను ఆవిష్కరించడం జరిగినది,

## భారత ప్రధాని నరేంద్ర మోడీ యొక్క పుట్టినరోజు సందర్భంగా కొన్ని ఆశ్రమాలకు చిన్న సేవ

**కొత్తగూడెం సెప్టెంబర్ 17 మీ వార్త ఆర్ సి :**
భారతదేశ చరిత్రలో ప్రతి ఒక్కరి కోసం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నటువంటి మహోన్నత గొప్ప ఆలోచనతో ఉన్నటువంటి వ్యక్తి మాన్యశ్రీ మన భారత దేశ ప్రధాని పుట్టిన రోజు నరేంద్ర మోదీ తెలంగాణ కోసం నాయి బ్రాహ్మణ సామాజిక సేవా బిడ్డగా నా వంతు సేవ రూపంలో భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోద, పుట్టినరోజు సందర్భంగా ఆరు రోజుల నుంచి ఆరు ఆశ్రమంలో వున్న వృద్ధులకు దివ్యాంగులకు బ్లైండ్స్ ఆశ్రమాలకు అనాధ ఆశ్రమంతో పాటు ఈరోజు కూకట్పల్లిలో ఉన్న శివానంద రిహాబిలేషన్ సెంటర్లో ఉన్నటువంటి (లెప్రస్ )కుష్టి వ్యాధిగ్రస్తులకు సేవ చేయడంతో వాళ్ళు ఎంతో సంతోష పడడం తో పాటు మోడీ గారి ఫోటోలు పట్టుకొని మోదీ గారు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియడంతో సంస్థ యజమాన్యం వారు కూడా మోదీ గారికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు చెప్పారు నేను ప్రతి ఒక్కరిని వేడుకుంటున్నాను ఆశ్రమంలో ఉన్నటువంటి వారికి విధుడైన విధంగా ప్రతి ఒక్కరు ఏదో ఒక రూపంలో సేవ చేయాలని నా విజ్ఞప్తి నేను ప్రత్యేకించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరుకునేది ఏమిటంటే సృష్టిలోని మొట్టమొదటి వద్దన్నారాయుడు నాయి బ్రాహ్మణుల గురుదేవైనటువంటి ధనవంత్రి విగ్రహాన్ని అధికారిక పూర్వకంగా జయంతిని జరిపించాలని యావత్తు నాయి బ్రాహ్మణ సమాజం తరఫున వేడుకుంటున్నాను. నిన్న వరల్డ్ బార్బర్ డే సందర్భంగా మా కులదైవం అయినటువంటి వైద్య నారాయణ విష్ణుమూర్తి అవతారం భగవంతునికి ఘనంగా పూజలు చేసి నాయి బ్రాహ్మణ జెండాను ప్రతి ఇంటిదగ్గర షాపుల దగ్గర యూనియన్ ఆఫీసుల దగ్గర ఆవిష్కరణ జరిగింది . ఈరోజు నాతో పాటు సేవ చేయడానికి వచ్చినటువంటి జీవి శ్రీనివాస్ నాయి కి ధన్యవాదములు
మీ సామాజిక సేవకులు నాయి బ్రాహ్మణ హైదరాబాద్





రెడ్ క్రాస్ సొసైటీ బంజారాహిల్స్ మండల షేక్పేట్ శాఖ కన్వీనర్ రమేష్ కోడిచెర్ల ఆకుతోటపల్లి

# నేలకొండపల్లిలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు..

- త్రివర్ణ పతాకాలను ఆవిష్కరించిన తహసీల్దార్,సర్పంచ్, మార్కెట్ కార్యదర్శి
- అమరవీరుల త్యాగాలను స్మరించుకున్న అధికారులు, ప్రజాప్రతినిధులు..

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 17 మీ వార్త ఆర్ సి :** నేలకొండపల్లి మండల కేంద్రంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాలను ఎగరవేసి, అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు.

స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాంప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ విముక్తి కోసం పోరాడిన ఎందరో మహానుభావుల త్యాగాల ఫలమే నేటి స్వేచ్ఛా వాయువులని కొనియాడారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత వేగంగా, పారదర్శకంగా అందించడమే వారికి మనం ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) ఎర్రయ్య,రెవెన్యూ సిబ్బంది,మండల స్థాయి అధికారులు, స్థానిక విలేకరులు పాల్గొన్నారు.గ్రామపంచాయతీ కార్యాలయంలో. గ్రామపంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి జెండాను ఎగరవేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ,గ్రామ ప్రజలందరికీ తెలంగాణ విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాభివృద్ధే ధ్యేయంగా పాలకమండలి ముందుకు సాగుతోందని,ప్రజల సహకారంతో నేలకొండపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి,వార్డు సభ్యులు లింగయ్య, ఈశ్వరి,హుస్సేన్ ఆదాం,ప్రశాంత్,కిశోర్ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీలో..యార్డ్‌లో మార్కెట్ కార్యదర్శి నాగేశ్వరి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,రైతుల సంక్షేమానికి మార్కెట్ కమిటీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని అన్నారు.రైతులు పండించిన పంటకు సరైన మద్దతు ధర లభించేలా, మార్కెట్‌లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని హామీ ఇచ్చారు.ఈ వేడుకల్లో నాచేపల్లి పీఏసీఎస్ చైర్మన్ తన్నీరు సత్యనారాయణ, మార్కెట్ కమిటీ సిబ్బంది,స్థానిక వ్యాపారులు,రైతులు



పాల్గొన్నారు.అన్ని కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణ అనంతరం సిబ్బందికి,హాజరైన ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు. మండల కేంద్రంలో విమోచన దినోత్సవ వేడుకలు పండుగ వాతావరణంగా ముగిశాయి.

# మధ్యతరగతి నిరుపేద కుటుంబాలపై ధరల ప్రభావం పేదలకు 200 రోజుల ఉపాధి కల్పించాలి

**కారేపల్లి సెప్టెంబర్ 17 మీ వార్త ప్రతినిధి:** రోజురోజుకూ పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలను నియంత్రించి సామాన్య ప్రజలపై భారాన్ని తగ్గించాలని, పేదలకు 200 రోజుల ఉపాధి హామీ పని కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మండల పరిధిలోనిగురువారం బొక్కలతండ గ్రామంలో జరిగిన వ్యవసాయ కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ పెరుగుతున్న ధరల కారణంగా పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం చౌక దుకాణాల ద్వారా బియ్యంతో పాటు,మంచి నూనె పప్పు పంచదార చింతపండు గోధుమలు లాంటి 14 రకాల నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలని కోరారు.ఎల్ నోవా ప్రభావంతో వర్షాలు లేక రైతులు పంట పొలాల్లో వ్యవసాయ



కార్మికులకు కూలి పనులు దొరకటం లేదని ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని పటిష్టంగా అమలు చేసి ప్రతి కుటుంబానికి 200 రోజుల పని కల్పించాలని, డిమాండ్ చేశారు. కొలతలతో సంబంధం లేకుండా రోజువారీ కూలి రూ 600 చెల్లించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెంచి పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు.ప్రజలపై పెరుగుతున్న ధరల భారాన్ని తగ్గించేందుకు ధరల నియంత్రణ కి ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి తగినన్ని నిధులు కేటాయించి కూలీలకు నిరంతరం పని కల్పించాలని ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు మహిళలకు రూ 2500, భూమిలేని పేదలకు సంవత్సరానికి రూ 12,000, ఆసరా పెన్షన్ల పెంపు కొత్త పెన్షన్ల విడుదల లాంటి వాగ్దానాలు తక్షణ చిత్తశుద్ధితో అమలు చేయాలంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రస్తుతం జరిగే అసెంబ్లీ సమావేశం లో సంక్షేమ పథకాల అమలుకు నిధులు విడుదల చేయాలని నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ సైదులు మేస్త్రి, బానోత్ శ్రీను, మాలోత్ బాలు, అజ్మీర వినోద్ కుమార్, బావుసింగ్, రాములు, వీరన్న, సక్కుబాయి, సరోజిని, దేవి, శారద, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం మెడికల్ అధికారులు నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ముఖ్య సమావేశం..

**దుమ్ముగూడెం సెప్టెంబర్ 17 మీ వార్త ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం. పరిధిలో నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన స్టేట్ మలేరియా విభాగం అడిషనల్ డైరెక్టర్ డా పద్మజ ఎం . ఎఫ్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్. నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను సందర్శించి అక్కడి సిబ్బందితో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మలేరియా కేసులపై ఆరా తీశారు, ల్యాబ్ , ఫార్మసీ, లో మలేరియా కి సంబంధించిన స్టాక్ వివరాలు అడిగి తెలుసుకున్నారు, ల్యాబ్ లో ఇప్పటివరకు నమోదైన మలేరియా కేసుల వివరాలను, మలేరియా కు సంబంధించిన మందుల స్టాక్ వివరాలను, ఫార్మసిస్ట్ మరియు ల్యాబ్ టెక్నీషియన్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు, మలేరియా కేసులు పూర్తి సమాచారాన్ని భద్రపరచాలని, అలాగే మలేరియా వచ్చిన రోగికి పూర్తి వైద్యాన్ని అందించాలని సూచించారు, అలాగే ఆశా వర్కర్లు ఏఎన్ఎంలు, డెంగ్యూ మలేరియా వ్యాధుల పై ప్రజలను ఎప్పటికప్పుడు అవగాహన పరుస్తూ, గ్రామాలను సందర్శించాలని, వీరు కోరారు. అడిషనల్ డైరెక్టర్ వెంట భద్రాద్రి డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ శ్రీధర్ , డిడి మనోహర్, నర్సాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పావని రెడ్డి డి పి ఎం ఓ.



పాయం శ్రీనివాస్ రావు , లు, తదితరులు పాల్గొన్నారు....

# భారత ప్రధానిగా నరేంద్ర మోడీ ఆదర్శప్రాయులు


- భారతీయసంస్కృతి సాంప్రదాయాలను కాపాడుతున్న మహాయోగి నరేంద్ర మోడీ

**కొత్తగూడెం సెప్టెంబర్ 17 మీ వార్త ఆర్ సి :** భారత ప్రధాన మంత్రిగా నరేంద్ర మోడీ తన పదవీకాలం మొత్తం భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచ దేశాలకు తెలిసేలాగా ప్రపంచ దేశాల పటాలలో భారతదేశాన్ని నిలిపేలాగా తన శక్తి మేరకు పని చేసుకుంటూ హిందూ సమాజ అయోధ్య రామాలయ నిర్మాత దక్షకుడిగా కాశ్మీర్ ప్రాంత రక్షకుడిగా బెహల్గామ్ దాడిని తిప్పి కొట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం చేసిన భారత దేశ శక్తిగా ప్రపంచ దేశాలకు శాంతి దూతగా కీర్తి గడిస్తున్న నరేంద్ర మోడీ జీ పుట్టినరోజుకి భారతీయ హిందూ సమాజానికి పుట్టినరోజుగా భావిస్తున్నామంటూ వారు శతవసంతాలు సంపూర్ణ ఆరోగ్యాలతో ఉండాలని వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ పొగడ మొక్క నాటిన కె ఎన్ రాజశేఖర్ మన్ కీ బాత్ - ప్రకృతి ప్రేమికుడు

తెలంగాణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైల్వే రామాలయం ఆవరణలో ఒక పొగడ మొక్కను నాటినారు మొక్కల కె ఎన్ రాజశేఖర్, తను ప్రతిరోజు ఏదైనా ఒక మొక్కని నాటుతూ నేటికి 2269 వ రోజు, ఈ కార్యక్రమాన్ని గుర్తించి భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోధీ జీ చే 114వ మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రశంసలు పొందిన మొక్కల కె ఎన్ రాజశేఖర్, భారత ప్రధాని నరేంద్ర మోడీ వసంతాలు తన సేవలను భారతదేశానికి అందించాలని తెలుపుతూ అభిమానులు మొక్కలు నాటాలని కోరారు, భారత దేశం ను ఆర్థికంగా డిజిటల్ టెక్నాలజీ పరంగా అభివృద్ధి చేస్తూ,



వికసిత భారత్ గురించి భారతదేశ ఉత్పత్తులను ప్రోత్సహిస్తూ మేకిన్ ఇండియా నినాదం తో భారత దేశ ప్రజలను చైతన్యం చేస్తూ, మన భారతీయుల వేల సంవత్సరాల సంస్కృతి జీవన విధానం అయినటువంటి యోగాను మరియు ఆయుర్వేద వైద్యాన్ని ప్రపంచానికి పరిచయం చేసి భారతదేశ రక్షణ గురించి మరియు ఆడపిల్లల చదువు రక్షణ గురించి మరియు ప్రపంచ పర్యావరణ పరిరక్షణ గురించి అమ్మ పేరు తో ఒక మొక్క నాటి ప్రకృతి మాత ఆశీర్వాదాలు తీసుకోవాలని ఏక్ పేడ్ మాకే నామ్ అనే కార్యక్రమం కి శ్రీకారం




చుట్టి కోట్లాది మొక్కలు నాటు టకు నాట బడుటకు మంచి కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టి ఎంతో కృషి చేసినారు, వివిధ రంగాల్లో కృషి చేస్తున్నటువంటి సామాన్యులను గుర్తించి వారిని దేశానికి ప్రపంచానికి పరిచయం చేసి ఎంతో ప్రోత్సాహాన్ని ఇచ్చారు, వారిలో నేను ఒక అదృష్ట వంతుడిని కావడం నా యొక్క అదృష్టం, భారత ప్రధాని నరేంద్ర మోధీ జీ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను అని, నరేంద్ర మోధీ జీ పుట్టినరోజుకి 2018 వ సంవత్సరం నుంచి క్రమం తప్పకుండా మొక్కలను పంచుతూ మొక్కలు నాటు తున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉందని మొక్కల రాజశేఖర్ తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు,

## మణుగూరు సర్పంచుల సంఘం ఎన్నిక

- ఏకగ్రీవంగా సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు అధ్యక్షులు గా ఎన్నిక.

**మణుగూరు సెప్టెంబర్ 17 మీ వార్త ప్రతినిధి:** మణుగూరు మండలం గౌరవ సర్పంచులు అందరు మండల స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మండల స్థాయి సర్పంచుల సంఘం ఎన్నుకోవుటకు నిర్ణహించడమైనది. ఈ నిర్ణయం మేరకు సర్పంచులు అందరు పాలక వర్గాన్ని ఎన్నుకోవడమైనది. ఈ ఎన్నికల్లో గౌరవ అధ్యక్షులు గా కలబోయిన



మాధవరావు సమితి సింగారం సర్పంచ్, గౌరవ ఉపాధ్యక్షులు గా పూనెం రమేష్ లంక మల్లారం సర్పంచ్ గౌరవ కార్యదర్శి,మడకం కృష్ణ తోగ్గూడెం సర్పంచ్ గౌరవ కార్యదర్శి, కుంజ శ్రావణ్ కుమార్ పగిడేరు సర్పంచ్,గౌరవ ప్రధాన సలహాదారులు పాల్వంచ రాములు విప్పల సింగారం సర్పంచ్ గౌరవ ప్రధాన సలహాదారులు -2 మడి స్వరూప దమ్మక్కపేట సర్పంచ్ లను ఏకగ్రీవంగా ఆమోధించి తీర్మానించడమైనది. ఈ సమావేశానికి జగిడి ప్రసాద్ కట్టుమల్లారం సర్పంచ్, కారం పూజిత గుట్ట మల్లారం సర్పంచ్, కొమరం జంపేశ్వరి ముత్యాలమ్మ నగర్, పాయం చిట్టెమ్మ తిర్లపురం, శెట్టిపల్లి మాధవి బుగ్గ సర్పంచ్, ఏనిక శ్వేత కూనవరం సర్పంచ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## దిగ్విజయంగా కొనసాగుతున్న గణపతి నవరాత్రుల మహోత్సవాలు

**కొత్తగూడెం సెప్టెంబర్ 17 మీ వార్త ఆర్ సి :** దేవతలలో ప్రథమ ప్రథమ పూజితుడు విజయ విఘ్నేశ్వర స్వామి ఇలాంటి విఘ్నములైన తొలగించడానికి ముందుగా గణపతి పూజ కార్యక్రమాల అనంతరమే మిగతా దేవుళ్లను ఆరాధిస్తారు పూజిస్తారు, అలాంటి మహాగణపతి నవరాత్రి మహోత్సవాలను యావత్ భారతదేశం అంతటా అంగరంగ వైభవంగా గణపతి ప్రతిమలను పెట్టుకొని ప్రతి బస్తీలలో బస్తీ వాసులంతా పండగను నవరాత్రులు వివిధ ఆకారాలలో బాల గణపతి తరుణ గణపతి భక్తి గణపతి వీర గణపతి శక్తి గణపతి ద్విజ గణపతి సిద్ధి గణపతి ఉత్తిష్ఠ గణపతి విద్య



గణపతి కృష్ణ గణపతి హెరంబ గణపతి లక్ష్మి గణపతి మహాగణపతి విజయ గణపతి ఉత్సగనపతి పూర్వ గణపతి ఏకరక్ష గణపతి వీర గణపతి హరిద్ర గణపతి ఏకదంతా గణపతి సృష్టి గణపతి ఉత్తండ గణపతి విమోచన గణపతి దుండిగనపతి గణపతి సింహ గణపతి సంక్లిష్ట గణపతి లుగా భక్తిశ్రద్ధలతో దీక్షా దక్షకులుగా పూజిస్తూ చివరి రోజున ఆ మహాగణపతిని తన మాతృమూర్తి అయినా గంగమ్మ తల్లి గుడిలోకి చేర్చి నిమజ్జనం చేస్తారు అంతటితో ఈ నవరాత్రి మహోత్సవాలు ముగిసిపోతాయి

## ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం




**దమ్మపేట సెప్టెంబర్ 17 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:** ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకొని దమ్మపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు గురువారం వేడుకలలో పాల్గొని మహనీయుల ఫోటోలకు పూల దండలు వేసి పుష్పాంజలి ఘటించారు. తదనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమాదేవి మాట్లాడుతూ రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్య వ్యవస్థ వైపు అడుగులు పడిన చారిత్రక సందర్భం అని పేర్కొన్నారు. 1948 సెప్టెంబర్ 17న సైనిక చర్య ద్వారా నిజాం పరిపాలించే హైదరాబాద్ పరిసర తెలంగాణ ప్రాంతం భారతదేశంలో విలీనం అయినట్లు చెప్పారు. తెలంగాణ హక్కులు, ఆత్మగౌరవం కోసం పోరాడిన ప్రతీ ఒక్కరికీ ఘన నివాళులు తెలియజేస్తున్నాము అన్నారు. సెప్టెంబర్ 17న ప్రజాపాలన దినోత్సవంగా జరుపుకుంటున్న మనము, ప్రజాపాలన అంటే ప్రజల హక్కులను కాపాడటమన్నారు. ప్రజల ఆత్మగౌరవానికి పట్టం కడుతూ పాలన సాగుతుంది అని తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనని కొనియాడారు. తదనంతరం పరిశుభ్రత మరియు పచ్చదనాన్ని పెంపొందించడానికి స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతి రోజు కొంత సమయం కేటాయించడం. ఎవరినీ చెత్త రోడ్లపై వేయనివ్వకుండా చేస్తాం అని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కార్యక్రమంలో పాల్గొన్న ప్రతీ ఒక్కరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, ఇంచార్జ్ కార్యదర్శి కొల్లు దుర్గారావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, రూపా రాంబాబు, గోళ్ళ భవాని కృష్ణ యాదవ్, చాట్ల శ్రీనివాసరావు, చిన్నశెట్టి నాగలక్ష్మి ముక్తేశ్వరరావు, పూనెం పోలమ్మ, దాసరోజు సరిత రామారావు, పసుమర్తి కుసుమాంబ, అత్తులూరి వెంకట రామారావు, చిన్నశెట్టి చిట్టిబాబు, ధర్మసోతు నరేష్, గట్ల సర్వేశ్వరరావు, నాగరాజు, పిట్టల శ్రీనివాసరావు, శంకరవర అయ్యప్ప, మళ్ళా చిన్నా, కొండా ప్రసాద్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 11 రూపాయిల ఐవీసెట్ 235

**ముంబై :** రూ. 11 విలువైన ఐవీ సెట్‌ను రూ. 325కి విక్రయిస్తూ దాదాపు 2,800 శాతానికి పైగా లాభం దండుకోవడం.. రూ. 6.75ల సిరంజిలను రూ. 57.20కి విక్రయిస్తూ 747 శాతం మార్జిన్ వేయడం.. రూ. 40 విలువైన నెబ్యులైజర్ మాస్క్‌ను ఏకంగా రూ. 715కి విక్రయించడం.. ఇవన్నీ మహారాష్ట్ర ఫుడ్ అండ్ డ్రగ్స్ అడ్మినిస్ట్రేషన్ పరిధిలోని 'ప్రైస్ మోనిటరింగ్ రీసోర్స్ యూనిట్' (నిర్వహించిన మార్కెట్ సర్వేలో వెలుగుచూసినగ్ర్భ్రాంతికర విషయాలు. ఆసుపత్రుల్లో చేరిన రోగుల నుంచి వైద్య పరికరాలు, కన్స్యూమబుల్స్ పేరిట ఏ స్థాయిలో లాభార్జన జరుగుతుందో ఈ నివేదిక స్పష్టం చేసింది.: హర్యానాకు చెందిన మెడిప్లస్ సంస్థ తయారు చేసిన 'మెడిఫ్యూజన్ ఐవీ సెట్' కొనుగోలు ధర రూ. 11.05 కాగా, దానికి ఓఖీఖ రూ. 325గా ముద్రించి ఏకంగా 2,841 శాతం మార్జిన్ దండుకుంటున్నారు లైఫ్‌లాంగ్ మెడిటెక్ సంస్థ తయారు చేసిన 10 ఎశ్రీ సిరంజీ కొనుగోలు ధర రూ. 6.75 కాగా, దాన్ని రోగులకు రూ. 57.20కి విక్రయిస్తున్నారు.కెన్యులా, మాస్కులు: రూ. 22.50 విలువైన ఐవీ కెన్యులాను రూ. 424కి, అలాగే రూ. 45 విలువైన నెబ్యులైజర్ మాస్క్ కిట్‌ను రూ. 652కి విక్రయిస్తున్నారు.ఇతర పరికరాలు: విన్‌జో హెల్త్‌కేర్, రోమ్‌సన్, రిబ్బెల్ వంటి సంస్థలు తయారు చేసే కథేటర్లు, నీడిల్స్ కొనుగోలు ధర కంటే 10 నుంచి 19 రెట్లు ఎక్కువ ధరకు అమ్ముడుపోతున్నాయి.

## నిబంధనలు అతిక్రమించి డీజే లు పెడితే కఠిన చర్యలు - ఎస్సై రాజేష్



**దమ్మపేట సెప్టెంబర్ 17 మీ వార్తా ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:** దమ్మపేట మండలంలో గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో భక్తి శ్రద్ధలతో, శాంతియుతంగా జరుపుకోవాలని గురువారం పోలీస్ స్టేషన్ లో డీజే యాజమాన్య నిర్వహకులను పిలిపించి ఏర్పాటు చేసిన సమావేశంలో డీజే లకు పర్మిషన్ లేదు అని మా అనుమతి లేకుండా ఉత్సవాల్లో డీజే లను పెడితే వాహనంతో సహా సీజ్ చేస్తాం అని ఎస్.ఐ రాజేష్ నిర్వాహకులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎలాంటి వేడుకలకైనా పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా డీజే సౌండ్ సిస్టమ్ లు ఏర్పాటు చేయకూడదని స్పష్టం చేశారు. డీజేల నుంచి వచ్చే అధిక శబ్దం వలన తీవ్రమైన శబ్దం వల్ల మానసిక ఒత్తిడి పెరిగి రక్తపోటు అమాంతం పెరిగి ఆసుపత్రిలో చేరిన వారి సంఖ్య పెరిగింది అని 100 డయల్ చేసే వారి సంఖ్య పెరిగింది అని, వృద్ధులు, చిన్నారులు, గుండె జబ్బులు ఉన్నవారికి తీవ్ర ఇబ్బందులు గురు అవుతున్నారు అని. ఇటీవల కాలంలో డీజే శబ్దాల వల్ల పలువురు గుండెపోటుకు గురవుతున్న ఘటనలు పెరుగుతున్నాయన్నారు.

నిబంధనలను అతిక్రమించి ప్రవర్తిస్తే దానికి పూర్తి బాధ్యత డీజే యజమానులు, నిర్వాహకులదేనని ఆయన స్పష్టం చేశారు. ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. మేము అనుమతులు ఇవ్వము ఎవరైనా డీ.జే పెట్టినట్లు తెలిస్తే ప్రజలు 100 డయల్ చేస్తే మేము డీజే వాహనాలతో సహా సీజ్ చేసి కేసులు నమోదు చేస్తాం అని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్.ఐ బాలస్వామి, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ రామారావు ఉన్నారు.

## నేలకొండపల్లిలో టైం సందర్భం తెలియపరచకుండా విద్యుత్ కోతలు..

- దోమల బారిన పడి విలవిల్లాడుతున్న ప్రజలు..



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 17: మీ వార్త ఆర్ సి:** నేలకొండపల్లి మండల కేంద్రంలో గత కొన్ని రోజులుగా సమయం, సందర్భం లేకుండా విధిస్తున్న అప్రకటిత విద్యుత్ కోతలతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఏ సమయంలో కరెంటు పోతుందో,మళ్లీ ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది.పగలు,రాత్రి అనే తేడా లేకుండా గంటల తరబడి విద్యుత్ సరఫరా నిలిచిపోతుండటంతో మండల కేంద్రంలోని వ్యాపారులు,గృహ వినియోగదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో కరెంటు కట్ అవుతుండటంతో జనం దోమల కాటుకు గురవుతున్నారు. విపరీతమైన దోమల వల్ల స్థానికులు రాత్రంతా నిద్రలేకుండా గడపాల్సి వస్తోంది. చిన్న పిల్లలు,వృద్ధులు దోమల బారిన పడి డెంగ్యూ,మలేరియా వంటి ప్రమాదకరమైన సీజనల్ వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఒకవైపు ఉక్కపోత,మరోవైపు దోమల దాడితో నరకం చూస్తున్నామని స్థానికులు ఆవేదన చెందుతున్నారు.

విద్యుత్ శాఖ అధికారులు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండానే ఈ కోతలు విధిస్తున్నారని మండల ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, నేలకొండపల్లి మండల కేంద్రంలో అప్రకటిత విద్యుత్ కోతలను తక్షణమే నిలిపివేసి, నిరంతర విద్యుత్ సరఫరా అందించాలని,అలాగే దోమల నివారణకు పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## ఐదు లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీ కి దొరికిన కీసర సీఐ, ఎస్సై

**మేడ్చల్** బుధవారం రాత్రి కీసర చెరువు దగ్గర ఛేజింగ్ జరిగింది. ఎస్సై పరుగులు తీస్తుండగా ఏసీబీ టీం వెంటపడింది. సినీమా ఫక్కిలో సీన్ జరిగింది. ఎమైయిందో అంటు స్థానికులు ఆశ్చర్యపోయారు కీసర ఎస్ఐ, సీఐ . ఐదు లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. రేషన్ బియ్యం కేసులో బెయిల్ కోసం నిందితుల నుండి 10 లక్షలు కీసర సీఐ అంజనేయులు, ఎస్ఐ జ్ఞానేందర్ రెడ్డి డిమాండ్ చేసారు. కీసర చెరువు వద్ద కారులో 5 లక్షలు లంచం తీసుకుంటుండగా వచ్చిన ఏసీబీ అధికారులను చూసి ఎస్ఐ జ్ఞానేందర్ రెడ్డి పరుగులు తీసాడు. ఏసీబీ ఛేజింగ్ చేసి పట్టుకుంది. కెమికల్ టెస్టులు చేయించుకోకుండా ఎస్ఐ జ్ఞానేందర్ రెడ్డి, సీఐ అంజనేయులు ముప్పు తిప్పలు పెట్టారు. రేషన్ బియ్యం కేసులో నిందితుల నుండి గత కొంతకాలంగా లంచం డిమాండ్ చేసి నిందితులతో ఇన్స్పెక్టర్ అంజనేయులు పని చేయించుకుంటున్నాడు. కొన్ని రోజులుగా బిర్యానీలు, కూల్డ్రింక్స్ తీసుకురావాలని సీఐ వేధింపులకు గురిచేయడంతో బాధితులు వేధింపులు తట్టుకోలేక ఏసీబీకి సమాచారం ఇచ్చాడు. చిరవకు సర చెరువు వద్ద నిమజ్జనం డ్యూటీలో వున్న ఎస్ఐ జ్ఞానేందర్ రెడ్డి లంచం తీసుకుంటుండగా ఏసీబీ పట్టుకుంది.

## ఆరోగ్యకరమైన గ్రామ నిర్మాణానికి శాఖల సమన్వయం అవసరం.

**దుమ్ముగూడెం సెప్టెంబర్ 17 మీ వార్త ప్రతినిధి:** ఆరోగ్యకరమైన గ్రామాల నిర్మాణానికి ప్రభుత్వ శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు కట్టుపల్లి అంబేద్కర్ అన్నారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం, బాలల రక్షణ అంశాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. దుమ్ముగూడెం మండలం ములకపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ఎఫర్ట్ సంస్థ ఆధ్వర్యంలో ఆరోగ్యం పోషకాహారం అంశాలపై కన్వెర్జెన్సీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ మాట్లాడుతూ హైరిస్క్ గర్భిణీలు, తీవ్ర రక్తహీనతతో బాధపడుతున్న మహిళలు, పోషకాహార లోపంతో బాధపడుతున్న పిల్లలను ముందుగానే గుర్తించి వారికి అవసరమైన వైద్య, పోషకాహార సేవలు అందేలా శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. పిల్లలకు ఎటువంటి సమస్య ఎదురైనా, వారికి రక్షణ, సంరక్షణ అవసరమైన సందర్భాల్లో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ అందుబాటులో ఉంటుందని తెలిపారు. బాలల హక్కులు, రక్షణపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులకు నిరంతరం అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా సంప్రదాయంగా మన ప్రాంతంలో అందుబాటులో ఉన్న చిరుధాన్యాలు, ఆకుకూరలు, స్థానిక పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాల వినియోగాన్ని పెంచాలని అంబేద్కర్ సూచించారు. చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు సమతుల్యమైన పౌష్టికాహారం ఎంతో అవసరమని పేర్కొన్నారు.

**44 గ్రామాల్లో ఆరోగ్యం -- పోషకాహారంపై ఎఫర్ట్ కార్యక్రమాలు.**






ఎఫర్ట్ సంస్థ డైరెక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ మండలంలోని 44 గ్రామాల్లో ఆరోగ్యం, పోషకాహార అంశాలపై సంస్థ పనిచేస్తోందన్నారు. గర్భిణీలు, బాలింతలు, అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు పౌష్టికాహారం అందించేందుకు పైలట్ ప్రాజెక్టుగా ఐదు గ్రామాల్లో కిచెన్ గార్డెన్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సేంద్రియ పద్ధతిలో పండించిన కూరగాయలను అంగన్వాడీ కేంద్రాలకు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రతి గర్భిణీ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం చేయించుకునేలా అవగాహన కల్పిస్తున్నామని, పోషకాహార లోపంతో బాధపడుతున్న పిల్లలను గుర్తించి అవసరమైన వారికి ఎన్.ఆర్.సి. ద్వారా మెరుగైన వైద్యం, పోషకాహారం అందేలా వారిని ఎన్.ఆర్.సి., భద్రాచలం నందు జాయిన్ చేయుటకు జరుగుతున్నదని వివరించారు.

బాలల స్నేహపూరిత మండలంగా తీర్చిదిద్దుతాం గ్రామాన్ని బాలల స్నేహపూరితంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని సర్పంచ్ తుర్రం నవీన్ తెలిపారు. ఆరోగ్యం, పోషకాహారం, రక్షిత మంచినీరు, పారిశుధ్యం, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఆరోగ్యకరమైన గ్రామాన్ని నిర్మిస్తామని చెప్పారు. ములకపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ రుక్మాకర్ రెడ్డి మాట్లాడుతూ గర్భిణీలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి, వ్యాధుల నివారణకు అవసరమైన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సమావేశంలో రక్షిత మంచినీరు, పారిశుధ్యం, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి నెలా ఎన్.హెచ్.ఎన్.డి కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించి గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు అవసరమైన ఆరోగ్య సేవలు అందేలా శాఖల మధ్య సమన్వయం పెంచాలని నిర్ణయించారు. కార్యక్రమంలో చిల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు కట్టుపల్లి అంబేద్కర్, సర్పంచ్ పర్సిక తులశమ్మ, తుర్రం నవీన్, ఎఫర్ట్ డైరెక్టర్ విజయకుమార్, డాక్టర్ రుక్మాకర్ రెడ్డి, వైద్య శాఖ సిబ్బంది, ఎఫర్ట్ సంస్థ సిబ్బంది, గర్భిణీలు, బాలింతలు, గ్రామస్తులు పాల్గొన్నారు..

## గడి దొరల దౌర్జన్యాలు నిజం నిరంకుశ పాలనపై బందూకు గురిపెట్టిన అమరవీరులు.

- మాజీ డిసిసిబి చైర్మన్ యలమంచి రవికుమార్.

**దుమ్ముగూడెం సెప్టెంబర్ 17 మీ వార్త ప్రతినిధి:** దుమ్ముగూడెం మండలం ములకపాడు సెంటర్ యలమంచి సీతారామయ్య భవనంలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభ సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సభలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మాజీ డిసిసి చైర్మన్ యలమంచి రవికుమార్ మాట్లాడుతూ గడి దొరల దౌర్జన్యాలు నిజం నిరంకుశ పాలన పై బందుకు గురిపెట్టిన ఆనాటి ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ నాయకులు కార్యకర్తలు అని అన్నారు . సాయుధ పోరాట లక్ష్యం ఇంకా మిగిలే ఉందని నైజాం మోడల్ పాలన నుండి తెలంగాణకు విముక్తి జరిగిన సందర్భాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.సెప్టెంబర్ 17 చరిత్రాత్మక సందర్భాన్ని వక్రీకరిస్తూ ప్రజలను మధ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నాయి. బిజెపి,ఆర్ఎస్ఎస్ లాంటి మతోన్మాద పార్టీలు అని అన్నారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా జరిగిన వీరోచిత పోరాటనికి మతం రంగు పులిమి దాన్ని ముస్లిం రాజుకు వ్యతిరేకంగా హిందువులు చేసిన తిరుగుబాటుగా అబద్దాలతో వక్రీకరణతో చిత్రకరించే ప్రయత్నాలు చేస్తున్నాయి. వీటికి భిన్నంగా కమ్యూనిస్టులు మాత్రమే నిజం పాలన నుండి హైదరాబాదు రాజ్య విముక్తి కోసం జరిగిన వీరోచత రైతంగ పోరాట వారసత్వాన్ని వాస్తవాలను ప్రజలు ముందు ఉంచుతున్నారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. సెప్టెంబర్ 17న విలీనం దినమ్మని విమోచన దినామని నవాబు లొంగిపోయిన దినమని ఎవరి దృక్పథాలను అవసరాలను బట్టి వారు వ్యాఖ్యనిస్తున్నారు. ఈ వ్యాఖ్యలు అన్నిటిలో కొన్ని వాస్తవాలు ఉండవచ్చు సెప్టెంబర్ 17న నైజం సైనికులు యూనియన్ సైనికులు లొంగిపోయి హైదరాబాద్ సంస్థానాన్ని ఇండియన్ యూనియన్ లో విలీనం చేయడానికి నిజం అంగీకరించాడు. ఆ రకంగా నిజం పాలం నుండి హైదరాబాదు ప్రజలకు విమోచన కలిగింది. ఈ వివరాలతో ఎవరికి పేచి ఉండదు. ఈ వివరాలు మాత్రమే ప్రస్తావించుకుంటే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట గొప్పతనాన్ని మరుగుపరిచే ప్రయత్నం అవుతుంది. బిజెపి చరిత్రను వక్రీకరిస్తాం మాట్లాడేది మానుకోవాలని ఈ సందర్భంగా హెచ్చరిక చేశారు. వీర తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టు కార్యకర్తలు 4,000 మంది మరణించడం 3000 గ్రామాల్లో 10 లక్షల ఎకరాలు భూమి పంచడం ఇది కమ్యూనిస్టులు కే సాధ్యమని భూమికోసం భుక్తి కోసం పెట్టి సాకిరి విముక్తి కోసం జరిగిన ఓ గొప్ప పోరాటమని కళ్ళుండి చూసి ప్రతి ఒక్కరికి అర్థమవుతుందని సంగతి బిజెపి ఆర్ఎస్ఎస్ పరివార శక్తులు అర్థం చేసుకోవాలని గుర్తు చేశారు ఆనాటి



అమరవీరుల స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని పోరాటాలలో ప్రజలందరూ తరతరాలుగా వ్యవసాయం సాగు చేస్తున్న వారందరికీ ఆటవి హక్కుల గుర్తింపు చట్టం 2006 ప్రకారం హక్కు పత్రాలు ఇవ్వాలని కేంద్రారాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య,కొర్స చిలకమ్మ, సరియం కోటేశ్వరరావు, వై. శ్రీను బాబు, కొమరం చంటి, మహమ్మద్ బేగ్, కాక కృష్ణ, సర్పంచులు కొర్స లింగరాజు, కొమరం శాంత, తెల్లం ధర్మయ్య, కృష్ణమూర్తి, నాగరాజు, గట్టుపల్లి వెంకటేశ్వర్లు, సీతారామయ్య, తుర్రం రాంబాబు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు క్యాన్సర్ చికిత్స విధానంలో తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలి.

**ఖమ్మం, సెప్టెంబర్ 17,మీ వార్త ప్రతినిధి :** ఖమ్మం యశోద మెడికల్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గత 20 సంవత్సరాలగా చిన్న పిల్లలకు క్యాన్సర్ చికిత్స అందించడంలో అనుభవం కలిగిన యశోద హాస్పిటల్స్ సోమాజిగూడ డాక్టర్ పరిణిత రెడ్డి గుత్తా పీడియాట్రిక్ ఆంకాలజీ హెమటాలజీ క్లినికల్ డైరెక్టర్ అండ్ హెచ్ ఓ డి మాట్లాడుతూ పిల్లలకు వచ్చే క్యాన్సర్ మరియు క్యాన్సర్ చికిత్స పై తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. చిన్నపిల్లలకు క్యాన్సిల్ అనేది అరుదైన విషయం కాకపోతే దీని గురించి అవగాహన చాలా ముఖ్యం పూర్తిగా నయం అయ్యే అవకాశాలు చాలా మెరుగుగా ఉంటాయి దాదాపు పుట్టిన నాటి నుండి 18 సంవత్సరాలు వరకు వచ్చే అవకాశాలు ఉంటాయి.చిన్నపిల్లలకు వచ్చే క్యాన్సర్ యొక్క చికిత్స విధానాలు,పెద్దవారికి వచ్చే క్యాన్సర్ లకు చాలా తేడా ఉంటుందని అన్నారు.పిల్లల క్యాన్సర్ చికిత్సలన్నింటిలోనూ శస్త్రచికిత్స, కీమోథెరపీ రేడియేషన్,టార్గెటెడ్ థెరపీ, ఇమ్యునోథెరపీ మరియు స్టెమ్ సెల్ ట్రాన్స్ ప్లాంట్ ఎముక మజ్జ మార్పిడి ఉపయోగిస్తారు . మెరుగైన రిజల్ట్ రావడం కోసం చిన్నపిల్లలకి నిర్దేశించబడిన చిన్నపిల్లల డాక్టర్ క్యాన్సర్ స్పెషలిస్ట్ పర్యవేక్షణలో చికిత్స జరగాలని తెలిపారు.పిల్లల్లో నిరంతరం తగ్గని జ్వరం, రక్తస్రావం,కీళ్ల నొప్పులు, రక్తలేమి,కంతలు,తగ్గని వాంతులు,కొత్తగా మెల్లకన్ను రావడం,రాత్రి వేళలో తగ్గని




తలనొప్పి వంటివి లక్షణాలు ఉంటే వెంటనే తల్లిదండ్రులు సంబంధించిన డాక్టర్ ను సంప్రదించవలసిందిగా పేర్కొన్నారు . సెప్టెంబర్ నెల చిల్డ్రన్స్ ఎవర్నెస్ మంత్ కాబట్టి దీంట్లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించమని అన్నారు . ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్స్ సోమాజిగూడ డిప్యూటీ జనరల్ మేనేజర్ అనీష్ కుమార్ తివారి , మేనేజర్లు బాల కృష్ణ , సాయి రామ్ పాల్గొన్నారు .

# మహిళలు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలి

- అన్ని రంగాల్లో రాణించి ముందుకు సాగాలి
- పోషణ మాసం అవగాహన కార్యక్రమంలో కామేపల్లి ఐసిడిఎస్ సిడిపిఓ ఉమ పిలుపు

**కామేపల్లి, సెప్టెంబర్ 17 మీ వార్త ప్రతినిధి :** మహిళలు అన్ని రంగాల్లో రాణించి ముందుకు సాగాలని కామేపల్లి ఐసిడిఎస్ సిడిపిఓ ఉమ పిలుపునిచ్చారు.పోషణ మాసం సందర్భంగా గురువారం కామేపల్లి లో స్వయం సహాయక సంఘాల సభ్యులకు అవగాహన కల్పించారు. మహిళలు సమాజంలో ఒక అడుగు ముందుకు వేసి మహిళా సాధికారతకు ప్రతీకగా నిలుస్తూ ఆడవారు దేనికీ వెనకడుగు వేయరని నిరూపిస్తున్నారని తెలిపారు.స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా,సామాజికంగా ఎదుగుతూ కుటుంబ అభివృద్ధితో పాటు సమాజ అభివృద్ధిలోనూ కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు.
అదే విధంగా మహిళలు తమ కుటుంబం గురించి ఆలోచించడంతో పాటు తమ ఆరోగ్యం గురించి కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.రోజువారీ జీవితంలో కొంత సమయాన్ని తమ కోసం కేటాయించుకుని, మంచి పోషకాహారం తీసుకుంటూ ఆరోగ్యంగా ఉండాలని అవగాహన కల్పించారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆరోగ్యకరమైన కుటుంబాన్ని,తద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించగలరని తెలిపారు.
పిల్లలు, గర్భిణీలు, బాలింత లకు సమతుల్యమైన పోషకాహారం ఎంతో అవసరమని వివరించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకవిలువలు కలిగిన ఆహారం, బాలామృతం వంటి పౌష్టికాహార పదార్థాల ప్రాధాన్యత, వాటి ప్రయోజనాలపై సభ్యులకు అవగాహన కల్పించారు. పిల్లల ఎదుగుదల, శారీరక మానసిక వికాసానికి అవసరమైన పోషకాహారాన్ని అందించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు విజయలక్ష్మి, వరలక్ష్మి, ఏపీఎం ఎం. వెంకటరామారావు,స్వయం సహాయక సంఘాల సభ్యులు,అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ వల్లనే తెలంగాణకు విమోచన

- మేకల మల్లిబాబు యాదవ్, ధనియాకుల హనుమంతరావు

**కామేపల్లి, సెప్టెంబర్ 17 మీ వార్త ప్రతినిధి :** ఆనాడు నిజాం నిరంకుశ పాలన నుండి 1948 సెప్టెంబర్ 17న ఆంధ్ర పాలకుల నుండి 2014 జూన్ 2న తెలంగాణకు విముక్తి కలిగించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని,ఈ విషయం ఎవరూ కాదనలేని నగ్నసత్యమని డిసిసిబి డైరెక్టర్,మాజీ జడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్, కొండాయిగూడెం పిఎసిఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు అన్నారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామం లో కొండాయిగూడెం ప్రాథమిక సహకార పరపతి సంఘం ఆవరణంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా పిఎసిఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు ఆధ్వర్యంలో గురువారం జాతీయ జెండాను ఎగురవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పటికీ నిజాం సంస్థానం మాత్రం నిరంకుశంతో భారత ప్రభుత్వంలో కలవకుండా, నిరంకుశత్వంతో తన రౌడీ మూక రజాకారులతో తెలంగాణ ప్రజలపై అనేక హింసలకు పాల్పడటం జరిగిందని, ఎదురు తిరిగినందుకు నిర్దాక్షిణ్యంగా బైరాన్ పల్లి లో 1000 మందిని ఒకేసారి ఉరి తీయడం జరిగిందని, మహిళలను నగ్నంగా గ్రామాల్లో పరిగెత్తించారని, చెట్లకు వేలాడదీసి కింద మంటలు పెట్టే వారిని, వెట్టి చాకిరి ద్వారా పన్నులు వసూలు చేసి నిజాం నవాబు భోగభాగ్యాలు అనుభవించే వారని, ఇలాంటి కృత్యాలను చూసి సాయుధ తెలంగాణ కమ్యూనిజం, ఆర్య సమాజ్ లాంటి సంస్థలు పెద్ద ఎత్తున తిరుగుబాటు చేయడం జరిగిందని, ఆ పోరాటంలో భాగంగా దొడ్డి కొమరయ్య,చాకలి ఐలమ్మ, షేక్ బందగి, కవులు కళాకారులు ను కాల్చి వేయడం జరిగిందని తెలిపారు.ఇంతటి అకృత్యాలు చూసి నాటి నెహ్రూ ప్రభుత్వంలోని ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ సైనిక చర్య చేపట్టి నిజాం కోరలను ఊడదీసి భారత ప్రభుత్వంలో తెలంగాణను విలీనం జరిగిందని, అదేవిధంగా ప్రత్యేక తెలంగాణ కోసం ఎంతోమంది విద్యార్థులు నేలకొరిగారని, కాంగ్రెస్ పార్టీకి ఆంధ్రాలో రాజకీయమనుగడ ఉండదని తెలిసికూడా, తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియాగాంధీ చేసిన త్యాగంతో,ఆంధ్ర పాలకుల నుండి తెలంగాణకు స్వేచ్ఛా వాయువులు లభించాయని,ఈ విషయాన్ని ప్రతి ఒక్క తెలంగాణ బిడ్డ ఆలోచించుకోవాల్సిన అవసరం ఉందని మల్లి బాబు యాదవ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ కార్యదర్శి ముత్తయ్య, సొసైటీ డైరెక్టర్లు, కొమ్మినేని శ్రీనివాసరావు, ఐతనబోయిన విఠల్ రావు, ఉప్పుగండ్ల వీరభద్రరావు, శీలం పుల్లయ్య, అయితన బోయిన నాగేశ్వరరావు, అంబడిపూడి వెంకటయ్య, దండగల దేవేంద్ర, సిబ్బంది షేక్ సలీం, బోడ రమేష్, ధనియాకుల రామారావు ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# కామేపల్లి లో విజయవంతంగా అజంతా మండల మహిళా సమాఖ్య 20వ,వార్షికోత్సవ సభ.

- మహిళల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న పథకాల అమలుపై సమీక్ష..
- అజంతా మండల మహిళ సమాఖ్య సాధించిన ప్రగతి నివేదిక కు సభలో ఆమోదం.
- మహిళలు స్వయం సమృద్ధిని సాధించి ఆదర్శంగా నిలవాలి.
- వార్షికోత్సవ మహాసభలో ఎంపీడీవో ధరావత్ సోంలాల్, సిడిపిఓ ఉమ, ఏపీఎం వెంకట రామారావు.
- ఎంపీడీవో సోంలాల్ ను ఘనంగా సన్మానించిన మండల మహిళా సమాఖ్య

**కామేపల్లి సెప్టెంబర్ 17 మీ వార్త ప్రతినిధి:** కామేపల్లి లో అజంతా మండల మహిళా సమాఖ్య 20వ, వార్షికోత్సవ సభను మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కన్నమాల ఉషశ్రీ అధ్యక్షతన విజయ వంతంగా నిర్వహించారు. ఘనంగా నిర్వహించిన వార్షికోత్సవ మహాసభలో ఎంపీడీవో ధరావత్ సోంలాల్, ఐసిడిఎస్ సిడిపివో ఉమ, ఏపిఎం ఎం. వెంకట రామారావు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు.మహిళల అభివృద్ధి సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను, పథకాలను వివరించారు. మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామ సమాఖ్యల సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ సమాఖ్య లీడర్లు,సంబంధిత అధికారులు సమావేశంలో గత సంవత్సర కాలంలో మహిళా సమాఖ్య ద్వారా చేపట్టిన కార్యక్రమాలను, సాధించిన ప్రగతి, మహిళా సంఘాల పనితీరు, పొదుపు,రుణాల నిర్వహణ, ఆర్థిక కార్యకలాపాలు, మహిళల జీవనోపాధి



అభివృద్ధి తదితర అంశాలపై సమీక్షించారు.మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం, బ్యాంకు, లింకేజీ, సిఐఎఫ్, పీఎం ఎఫ్ఎంఈ,రూరల్ అవుట్లెట్లు, అదే విధంగా బ్యాంకుల ద్వారా వ్యాపారాలకు వ్యక్తిగత రుణాలు మంజూరు, చిన్న తరహా వ్యాపారాలను ప్రోత్సహించడం,మహిళా సంఘాలను మరింత బలోపేతం చేయడం, కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడం వంటి అంశాలపై సభ్యులకు అవగాహన కల్పించారు. మహిళా సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధిస్తూ, కుటుంబంతో పాటు గ్రామ అభివృద్ధిలో కూడా కీలక పాత్ర పోషిస్తున్నారని సమావేశంలో పేర్కొన్నారు. రానున్న కాలంలో మహిళా సంఘాల కార్యకలాపాలను మరింత విస్తరించి, ప్రతి మహిళకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాల ప్రయోజనాలు అందేలా కృషి చేయాలని నిర్ణయించారు. 20వ,వార్షిక మహాసభ సందర్భంగా గత సంవత్సరపు ఆదాయ-వ్యయాలు,



సంఘం కార్యకలాపాలు, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక తదితర అంశాలను సర్వసభ్య సమావేశం ముందు ఉంచి సభ్యుల ఆమోదం పొందారు.మహిళా సమాఖ్య భవిష్యత్ కార్యక్రమాలపై సభ్యుల అభిప్రాయాలు, సూచనలు స్వీకరించి, వాటి ఆధారంగా రాబోయే సంవత్సరానికి తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ కార్యక్రమ కార్యాచరణ రూపొందించాలని ప్రభుత్వం అందిస్తున్న అన్ని కార్యక్రమాలను గ్రూపులకు అనుసంధానం చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులు ఐక్యతతో పనిచేస్తూ, మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి మరింత కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ సభలో సెర్ప్ సీసీలు పుష్ప, సరోజినీ, నాగమణి, సుభద్ర, ఉపేంద్ర,శోభ, ఆపరేటర్ వంశీ, అకౌంటెంట్ కౌసల్య పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి.

జిల్లా అధ్యక్షుడు గంగాధర్



**జన్నారం :** విశ్వ బ్రాహ్మణుల కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల గంగాధర్ కోరారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా గురువారం రోజున మండల కేంద్రంలోని వాసవినగర్ లో వినాయక మండపం వద్ద గురువారం మధ్యా హ్నం భగవాన్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విశ్వబ్రాహ్మణులంతా ఆర్థికం గా వెనుకబడ్డారన్నారు కావుబ ప్రభుత్వం విశ్వబ్రాహ్మణుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.అలాగే విశ్వబ్రాహ్మణులంతా ఐక్యంగా ఉండి సమస్యలు సాధించుకోవ డానికి కృషి చేయాలని అన్నారు.అనంతరం విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ బక్కయ్య,ఎస్సై గుర్రం ఉదయ్ కిరణ్,గీర్దావర్ వెంకటేశం, ఉపసర్పంచి అప్పాల జలపతి, పలువురు పుర ప్రముఖులను శాలువాలు కప్పి సన్మానించారు.

## కామేపల్లి లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

- జాతీయ పతాకాలను ఆవిష్కరించిన తాసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సోంలాల్, ఏవో తారా దేవి

**కామేపల్లి, సెప్టెంబర్ 17 మీ వార్త ప్రతినిధి:** కామేపల్లి మండలంలో గురువారం ప్రజాపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.
మండల కేంద్రం లోని తహశీల్దార్ కార్యాలయం లో తాసిల్దార్ కేవీ శ్రీనివాసరావు, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ధరావత్ సోంలాల్, రైతువేదిక వద్ద ఏవో బి.తారాదేవి, స్త్రీశక్తి భవనంలో అజంతా మండల సమాఖ్య అధ్యక్షురాలు కన్నమాల ఉష, ఎం ఆర్ సి లో ఎంపీడీవో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.వేడుకల విశిష్టతను వివరించారు.ఈ కార్య క్రమంలో మండల పంచాయతీ అధికారి వివిఎస్ శాస్త్రి,మండల ప్రజా పరిషత్ సూపరిండెంట్ తన్నీరు నరేందర్,సీనియర్ అసిస్టెంట్ పాపారావు, డిప్యూటీ తాసిల్దార్ రఫీ, ఏపీఎం వెంకట రామారావు, ఏపీవో అద్దంకి శ్రీ రాణి, ఈసీ ధామాల వెంకటేశ్వర్లు, జిపిఓలు అనిల్, శ్రీ వాణి, హౌసింగ్ ఏఈ అక్రమ్, పి ఆర్ ఏ ఈ వేములపల్లి కేశవరావు, అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.అదే విధంగా రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, స్వామి వివేకానంద సెంటర్ వద్ద బిజెపి మండల అధ్యక్షులు జరపల రామా రావు, సొసైటీ కార్యాలయంలో చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం,
పంచాయతీ కార్యాలయం లో ఉపసర్పంచ్ అజ్మీర నాగమణి, ఆర్కే పురం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అజ్మీర ద్వాలి, జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పక్షాల నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఐదు లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీ కి దొరికిన కీసర సీఐ, ఎస్సై

**మేడ్చల్** బుధవారం రాత్రి కీసర చెరువు దగ్గర ఛేజింగ్ జరిగింది. ఎస్సై పరుగులు తీస్తుండగా ఏసీబీ టీం వెంటపడింది. సినీమా ఫక్కిలో సీన్ జరిగింది. ఎమైయిందో అంటు స్థానికులు ఆశ్చర్యపోయారు కీసర ఎస్ఐ, సీఐ . ఐదు లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. రేషన్ బియ్యం కేసులో బెయిల్ కోసం నిందితుల నుండి 10 లక్షలు కీసర సీఐ అంజనేయులు, ఎస్ఐ జ్ఞానేందర్ రెడ్డి డిమాండ్ చేసారు. కీసర చెరువు వద్ద కారులో 5 లక్షలు లంచం తీసుకుంటుండగా వచ్చిన ఏసీబీ అధికారులను చూసి ఎస్ఐ జ్ఞానేందర్ రెడ్డి పరుగులు తీసాడు. ఏసీబీ ఛేజింగ్ చేసి పట్టుకుంది. కెమికల్ టెస్టులు చేయించుకోకుండా ఎస్ఐ జ్ఞానేందర్ రెడ్డి, సీఐ అంజనేయులు ముప్పు తిప్పలు పెట్టారు. రేషన్ బియ్యం కేసులో నిందితుల నుండి గత కొంతకాలంగా లంచం డిమాండ్ చేసి నిందితులతో ఇన్స్పెక్టర్ అంజనేయులు పని చేయించుకుంటున్నాడు. కొన్ని రోజులుగా బిర్యానీలు, కూల్డ్రింక్స్ తీసుకురావాలని సీఐ వేధింపులకు గురిచేయడంతో బాధితులు వేధింపులు తట్టుకోలేక ఏసీబీకి సమాచారం ఇచ్చాడు. చిరవకు సర చెరువు వద్ద నిమజ్జనం డ్యూటీలో వున్న ఎస్ఐ జ్ఞానేందర్ రెడ్డి లంచం తీసుకుంటుండగా ఏసీబీ పట్టుకుంది.

## 11 రూపాయిల ఐవీసెట్ 235

**ముంబై :** రూ. 11 విలువైన ఐవీ సెట్‌ను రూ. 325కి విక్రయిస్తూ దాదాపు 2,800 శాతానికి పైగా లాభం దండుకోవడం.. రూ. 6.75ల సిరంజిలను రూ. 57.20కి విక్రయిస్తూ 747 శాతం మార్జిన్ వేయడం.. రూ. 40 విలువైన నెబ్యులైజర్ మాస్క్‌ను ఏకంగా రూ. 715కి విక్రయించడం.. ఇవన్నీ మహారాష్ట్ర ఫుడ్ అండ్ డ్రగ్స్ అడ్మినిస్ట్రేషన్ పరిధిలోని 'ప్రైస్ మోనిటరింగ్ రీసోర్స్ యూనిట్' (నిర్వహించిన మార్కెట్ సర్వేలో వెలుగుచూసినగ్ర్భాంతికర విషయాలు. ఆసుపత్రుల్లో చేరిన రోగుల నుంచి వైద్య పరికరాలు, కన్స్యూమబుల్స్ పేరిట ఏ స్థాయిలో లాభార్జన జరుగుతుందో ఈ నివేదిక స్పష్టం చేసింది.: హర్యానాకు చెందిన మెడిప్లస్ సంస్థ తయారు చేసిన 'మెడిఫ్యూజన్ ఐవీ సెట్' కొనుగోలు ధర రూ. 11.05 కాగా, దానికి ఓఖీఖ రూ. 325గా ముద్రించి ఏకంగా 2,841 శాతం మార్జిన్ దండుకుంటున్నారు లైఫ్‌లాంగ్ మెడిటెక్ సంస్థ తయారు చేసిన 10 ఎశ్రీ సిరంజీ కొనుగోలు ధర రూ. 6.75 కాగా, దాన్ని రోగులకు రూ. 57.20కి విక్రయిస్తున్నారు.కెన్యులా, మాస్క్‌లు: రూ. 22.50 విలువైన ఐవీ కెన్యులాను రూ. 424కి, అలాగే రూ. 45 విలువైన నెబ్యులైజర్ మాస్క్ కిట్‌ను రూ. 652కి విక్రయిస్తున్నారు.ఇతర పరికరాలు: విన్‌జో హెల్త్‌కేర్, రోమ్‌సన్, రిబ్బెల్ వంటి సంస్థలు తయారు చేసే కథేటర్లు, నీడిల్స్ కొనుగోలు ధర కంటే 10 నుంచి 19 రెట్లు ఎక్కువ ధరకు అమ్ముడుపోతున్నాయి.ఈ అడ్డగోలు దోపిడీని మహారాష్ట్ర ఎఫ్‌డీఏ కమిషనర్ తుకారామ్ ముండే తీవ్రంగా ఖండించారు. తయారీదారులు తమ ఉత్పత్తి, రవాణా, మార్కెటింగ్ ఖర్చులు, లాభాలను కలిపిన తర్వాతే ప్రాథమిక కొనుగోలు ధర నిర్ణయమవుతుందని, దానిపై మళ్ల ఇన్ని రెట్లు ధరలు పెంచడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు.ఆసుపత్రి అత్యవసర చికిత్సలో ఉండే రోగులకు ఈ పరికరాల ధరలపై బేరమాడే అవకాశం ఉండదని, అందుకే డ్రగ్స్ ఆర్డర్ (ఆఖఆూ) 2013 పరిధిలోకి ఈ మెడికల్ పరికరాలను తీసుకొచ్చి ధరలపై పరిమితి విధించాలని కోరుతూ కేంద్ర విలేఖర రసాయనాలు, ఫార్మాస్యూటికల్స్ శాఖ కార్యదర్శికి ఆయన లేఖ రాశారు. విధానపరమైన చర్యలు తీసుకోవడం ద్వారానే ప్రజలపై పడుతున్న ఈ తీవ్రమైన ఆర్థిక భారాన్ని తగ్గించవచ్చని స్పష్టం చేశారు.

## పీచే మూడ్ లో రెబల్ గులాబీలు

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో ఫిరాయింపుల అంశం హాట్ టాపిక్ గా ఉన్న సంగతి తెలిసిందే. అయితే ఈ అంశంపై బీఆర్ఎస్ అధిష్టానానికి సొంత కేడర్ నుంచే తీవ్రమైన వ్యతిరేకత ఎదురవుతోంది. గతంలో పార్టీ మారిన కొందరు ఎమ్మెల్యేలు తిరిగి గులాబీ గూటికి చేరుకునేందుకు ప్రయత్నిస్తుండగా, క్షేత్రస్థాయిలో ఉండే స్థానిక బీఆర్ఎస్ నాయకులు మాత్రం వారి రాకను బలంగా అడ్డుకుంటున్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు తమను వదిలి వెళ్లిన నాయకులకు మళ్లీ రెడ్ కార్పెట్ వేయడంపై కేడర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది.కాంగ్రెస్ పార్టీలో చేరిన కొందరు ఎమ్మెల్యేలకు అక్కడ పరిస్థితులు సరిపడకపోవడంతో, వారు మళ్లీ బీఆర్ఎస్ అధిష్టానంతో సంప్రదింపులు జరుపుతున్నారు. ఇందులో భాగంగానే పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి జూలై 2024లో కాంగ్రెస్‌లో చేరినప్పటికీ, ఇటీవల కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో జరిగిన బీఆర్ఎస్ఎల్పీ సమావేశానికి హాజరై అందరినీ ఆశ్చర్యపరిచారు. అంతేకాకుండా కేసీఆర్‌ను తాను మోసం చేయలేనని, తనకు అన్నం పెట్టిన వ్యక్తిని మరిచిపోలేనని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కూడా భావోద్వేగ వ్యాఖ్యలు చేశారు. మరోవైపు అసెంబ్లీ మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి సైతం కేసీఆర్‌కు మద్దతుగా మాట్లాడటం, గత నెల జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో కన్నీటి పర్యంతం కావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.ఈ పరిణామాలపై పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమాలోచనలు జరుపుతున్నారు. పార్టీలోకి తిరిగి వస్తామంటున్న నేతలపై ఆయా నియోజకవర్గాల్లోని స్థానిక శ్రేణుల అభిప్రాయాలు తీసుకోవాలని అధిష్టానం భావించింది. ఇందులో భాగంగా పార్టీ కోసం మొదటి నుంచి కష్టపడిన కార్యకర్తలు, స్థానిక నాయకులతో ప్రత్యేకంగా చర్చిస్తున్నారు. అయితే ఫిరాయింపుదారులను పార్టీలోకి ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తీసుకోవద్దని మెజారిటీ స్థానిక నాయకులు తెగేసి చెబుతున్నారు.పార్టీని నమ్ముకుని ఉన్న క్యాడర్‌ను కాదని, అవకాశవాద రాజకీయాలు చేసిన వారికి మళ్లీ ప్రాధాన్యత ఇస్తే సంస్థాగతంగా తీవ్ర నష్టం జరుగుతుందని స్థానిక నాయకులు హెచ్చరిస్తున్నారు.

## బిజినెస్

### బ్యాంకుల నుంచి రూ. 2.40 లక్షల కోట్లు వెనక్కితీసుకున్న ఆర్బీఐ




బ్యాంకింగ్ వ్యవస్థలో భారీగా ఉన్న అదనపు ద్రవ్య లభ్యతను (లిక్విడిటీ) ఉపసంహరించుకునే చర్యల్లో భాగంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గురువారం రూ.2.40 లక్షల కోట్లను సమీకరించింది. వేరియబుల్ రేట్ రివర్స్ రెపో (వీఆర్ఆర్ఆర్) వేలం ద్వారా బ్యాంకుల నుంచి ఈ నిధులను కేంద్ర బ్యాంక్ తీసుకుంది. వీఆర్ఆర్ఆర్ వేలంలో మొత్తం రూ.2,39,959 కోట్ల విలువైన బిడ్లు వచ్చాయి. వీటన్నింటినీ 5.24 శాతం కటాఫ్ రేటుతో, అదే వెయిటెడ్ యావరేజ్ రేటుతో ఆర్బీఐ పూర్తిగా ఆమోదించింది. బ్యాంకింగ్ వ్యవస్థలో అదనంగా ఉన్న నిధులను తాత్కాలికంగా ఉపసంహరించుకోవడంతో పాటు, ఓవర్‌నైట్ మనీ మార్కెట్ రేట్లను రెపో రేటుకు అనుగుణంగా ఉంచడం వీఆర్ఆర్ఆర్ వేలం ప్రధాన ఉద్దేశం. బ్యాంకింగ్ వ్యవస్థలో లిక్విడిటీ సెప్టెంబర్ 16 నాటికి సుమారు రూ.7.38 లక్షల కోట్ల మిగులులో ఉన్నట్లు అంచనా. దీంతో ఈ అదనపు నిధులను దశలవారీగా వ్యవస్థ నుంచి వెనక్కి తీసుకునే చర్యలను ఆర్బీఐ కొనసాగిస్తోంది. గత నెల నుంచి కేంద్ర బ్యాంక్ పలు విడతల్లో వీఆర్ఆర్ఆర్ వేలాలను నిర్వహిస్తోంది.

మరో రూ.1 లక్ష కోట్ల ఉపసంహరణ

వీఆర్ఆర్ఆర్ చర్యలకు అదనంగా ప్రభుత్వ సెక్యూరిటీల ఓపెన్ మార్కెట్ ఆపరేషన్ (ఓఎంఓ) విక్రయాల ద్వారా కూడా వ్యవస్థలోని లిక్విడిటీని తగ్గించేందుకు ఆర్బీఐ చర్యలు చేపట్టింది. మొత్తం రూ.1 లక్ష కోట్ల విలువైన ప్రభుత్వ సెక్యూరిటీలను మూడు విడతల్లో విక్రయించనున్నట్లు గత వారం ప్రకటించింది. ఇందులో భాగంగా సెప్టెంబర్ 17న రూ.50,000 కోట్లు, సెప్టెంబర్ 21, 28 తేదీల్లో చెరో రూ.25,000 కోట్ల విలువైన సెక్యూరిటీల విక్రయాన్ని చేపట్టనుంది.

ఎఫ్‌సీఎన్ఆర్(బీ) డిపాజిట్ల ప్రభావం

ఇటీవలి కాలంలో బ్యాంకులు ఫారిన్ కరెన్సీ నాన్-రెసిడెంట్ (ఎఫ్‌సీఎన్ఆర్-బీ) డిపాజిట్లను పెద్ద ఎత్తున సమీకరించడం కూడా బ్యాంకింగ్ వ్యవస్థలో లిక్విడిటీ పెరగడానికి ఒక కారణంగా మారింది. విదేశీ కరెన్సీ దేశీయ బ్యాంకింగ్ వ్యవస్థలోకి వచ్చిన తర్వాత, ఆర్బీఐతో చేపట్టిన తదుపరి మారక లావాదేవీల ద్వారా బ్యాంకులకు రూపాయి నిధులు అందుబాటులోకి వచ్చాయి. దీనికి తోడు నెలాఖరు ప్రభుత్వ వ్యయం కూడా వ్యవస్థలో నగదు లభ్యతను పెంచుతోంది. ముఖ్యంగా ఉద్యోగుల జీతాలు, పెన్షన్ల చెల్లింపులు వంటి ప్రభుత్వ వ్యయాల ద్వారా బ్యాంకింగ్ వ్యవస్థలోకి నిధులు చేరుతున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో అదనపు లిక్విడిటీని క్రమబద్ధీకరించేందుకు ఆర్బీఐ వీఆర్ఆర్ఆర్, ఓఎంఓ వంటి సాధనాలను ఉపయోగిస్తోంది.

# మాపై ఛార్జీల భారం వద్దు

## ప్రభుత్వాన్ని మినహాయింపు కోరుతున్న పెట్రో డీలర్స్..!



తమకు ఛార్జీల నుంచి మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని పెట్రో డీలర్లు కోరుతున్నారు. పెట్రోల్ బంకుల్లో ఇంధనం అమ్మకాలపై యూపీఐ ద్వారా చేసే చెల్లింపులకు వర్తించే మర్చంట్ డిస్కౌంట్ రేట్ నుంచి తమకు మినహాయింపు ఇవ్వాలని పెట్రోల్ డీలర్లు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ అంశంపై 'ఆల్ ఇండియా పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ ప్రతినిధులు గురువారం కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులతో సమావేశమై చర్చలు జరిపారు. కొత్త యూపీఐ నిబంధనల ప్రకారం.. పెట్రోల్, డీజిల్ కొనుగోళ్లలో రూ.2,000 దాటిన ప్రతి లావాదేవీపై రూ.5 ఎండీఆర్ ఛార్జీ విధిస్తున్నారు. దేశవ్యాప్తంగా పెట్రోల్ బంకుల్లో జరిగే మొత్తం కొనుగోళ్లలో సుమారు 30 నుంచి 40 శాతం లావాదేవీలు ఈ పరిధిలోకి వస్తాయని డీలర్లు చెబుతున్నారు. పెట్రోల్ అమ్మకాలు నిర్దేశిత కమీషన్లపై ఆధారపడి జరుగుతాయని, ఈ అదనపు ఎండీఆర్ ఛార్జీల భారం తమ మార్జిన్లను దెబ్బతీస్తుందని డీలర్ల సంఘం ఆందోళన వ్యక్తంచేసింది. ఈ సమావేశంలో మంత్రిత్వ శాఖ అధికారులు ఎండీఆర్ విధింపు వెనుక ఉన్న కారణాలను వివరించారు. దేశంలో యూపీఐ డిజిటల్ మౌలిక సదుపాయాల అభివృద్ధి, విస్తరణకు ఈ ఛార్జీలు అవసరమని వారు తెలిపారు. మరోవైపు దేశవ్యాప్తంగా డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడంలో తాము ముందు వరుసలో ఉన్నామని, ప్రభుత్వంతో కలిసి పనిచేశామని ఏఐపీడీఏ గుర్తుచేసింది. ఎండీఆర్ అనేది ప్రభుత్వంగానీ, ఎన్‌పీసీఐగానీ వసూలు చేసే పన్ను కాదని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ గతంలోనే స్పష్టంచేసింది. యూపీఐ వ్యవస్థ నిర్వహణ, విస్తరణకు సహకరించేందుకు ఈ మొత్తాన్ని బ్యాంకులకు, పేమెంట్ అప్లికేషన్ ప్రొవైడర్లకు పంచుతారని తెలిపింది. ఇంధనం, రైల్వేలు, టెలికామ్, బీమా, వ్యవసాయం వంటి తక్కువ మార్జిన్లు ఉండే కీలక రంగాల్లో రూ.2,000 దాటిన లావాదేవీలకు ఈ రూ.5 ఫ్లాట్ ఛార్జీని వర్తింపజేస్తున్నారు. ప్రభుత్వంతో చర్చలు కొనసాగిస్తామని, వినియోగదారులు, డీలర్లు, యూపీఐ భాగస్వాములు అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నామని ఏఐపీడీఏ ఒక ప్రకటనలో పేర్కొన్నది.

### టాటా గ్రూప్ చైర్మన్‌గా ఎన్ చంద్రశేఖరన్..

## మూడోసారి నియమించిన టాటా సన్స్




టాటా గ్రూప్ చైర్మన్‌గా ఎన్ చంద్రశేఖరన్ మరోసారి నియమితులయ్యారు. టాటా సన్స్ గ్రూప్ ఆయనను చైర్మన్‌గా మూడోసారి నియమించింది. ఐదేళ్లపాటు ఆయన ఈ పదవిలో కొనసాగుతారు. గురువారం ముంబైలో జరిగిన బోర్డు మీటింగ్‌లో చంద్రశేఖరన్ నియామకంపై నిర్ణయం తీసుకున్నారు. వరుసగా రెండుసార్లు టాటా గ్రూప్ చైర్మన్‌గా ఎన్నికైన చంద్రశేఖరన్ గత ఆగష్టు 12న ఈ బాధ్యతల నుంచి తప్పుకొంటున్నట్లు ప్రకటించారు. తన పదవీ కాలం ముగిసిన తర్వాత మళ్లీ బాధ్యతల్లో కొనసాగలేనని స్పష్టం చేశారు. అయితే, చంద్రశేఖరన్‌నే మళ్లీ నియమించడానికి బలమైన కారణ ఉంది. స్టాక్ మార్కెట్‌లో లిస్టింగ్‌కు సంబంధించి మినహాయింపు కోరుతూ టాటా గ్రూప్ ఇటీవల ఆర్బీఐకి దరఖాస్తు చేసుకుంది. కానీ, ఈ దరఖాస్తును ఆర్బీఐ తిరస్కరించింది. దీంతో స్టాక్ మార్కెట్‌లో లిస్టింగ్ కావడం అనివార్యం కానుంది. ఈ నేపథ్యంలో చైర్మన్‌గా నాయకత్వ మార్పు మంచిది కాదనే ఉద్దేశంతో తిరిగి చంద్రశేఖరన్‌నే నియమించాలని బోర్డు భావించింది. టాటా గ్రూప్‌లో అత్యధిక వాటా కలిగిన టాటా సన్స్‌కు ఈ నియామకం చాలా కీలకం. ఆయన నియామకంతో స్టాక్ మార్కెట్ లిస్టింగ్‌కు సంబంధించిన ప్రక్రియ సజావుగా సాగుతుందని కంపెనీ వర్గాలు భావిస్తున్నాయి. 2017 నుంచి ఆయన ఈ పదవిలో కొనసాగుతున్నారు. మరో ఐదేళ్లపాటు చైర్మన్‌గా ఉంటారు. 2017లో తొలిసారి చైర్మన్ కాగా, 2022లో మరోసారి నియమితులయ్యారు. ఆయన పదవీ కాలం ఫిబ్రవరి 2027 వరకు ఉంది. చంద్రేశఖరన్ నాయకత్వంలో టాటా గ్రూప్ అనేక వ్యాపారాలకు విస్తరించింది. ముఖ్యంగా టెక్నాలజీ, డిజిటల్ రంగాల్లో దూసుకెళ్తోంది. చంద్రశేఖరన్‌ను చైర్మన్‌గా నియమించినప్పటికీ.. ఈ విషయంలో ఆయన నిర్ణయం కీలకం కానుంది. ఆయనను పదవిలో కొనసాగాల్సిందిగా ది నామినేషన్ అండ్ రెమ్యునరేషన్ కమిటీ విజ్ఞప్తి చేస్తుంది. అనంతరం ఆయన అంగీకరిస్తే మరోసారి చైర్మన్‌గా కొనసాగుతారు.

# మూడో టీ20లో టీమిండియా విజయం




స్వదేశంలో అఫ్గానిస్తాన్‌తో జరిగిన టీ20 సిరీస్‌ను టీమిండియా 3-0తో క్లీన్‌స్వీప్ చేసింది. ఢిల్లీ వేదికగా గురువారం జరిగిన చివరి టీ20 మ్యాచ్‌లో టీమిండియా 127 పరుగుల తేడాతో అఫ్గానిస్తాన్‌పై విజయం సాధించింది. 222 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన అఫ్గానిస్తాన్ భారత బౌలర్ల ధాటికి 14.1 ఓవర్లలో 94 పరుగులకు కుప్పకూలింది. కెప్టెన్ ఇబ్రహీం జద్రన్ (25) మినహా మిగతావాళ్లు బ్యాటింగ్‌లో దారుణంగా విఫలమయ్యారు. భారత బౌలర్లలో నితీశ్ కుమార్ రెడ్డి, రవి బిష్ణోయి చెరో 3 వికెట్లు తీయగా, అక్షర్ పటేల్ 2 వికెట్లు, యశ్ ఠాకూర్, బుమ్రాలు తలా ఒక వికెట్ పడగొట్టారు. అంతకముందు తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 221 పరుగులు చేసింది. అభిషేక్ శర్మ (34 బంతుల్లో 108; 9 ఫోర్లు, 11 సిక్సర్లు) శతకంతో విధ్వంసం సృష్టించగా.. సంజూ శాంసన్ (35 బంతుల్లో 50) అర్ధసెంచరీ సాధించాడు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (29) రాణించాడు. అఫ్గానిస్తాన్ బౌలర్లలో అజ్మతుల్లా ఒమర్‌జయ్ 2 వికెట్లు తీయగా.. రషీద్ ఖాన్, అబ్దుల్లా అహ్మద్‌జయ్ చెరొక వికెట్ తీశారు. అరుణ్‌జైట్లీ స్టేడియం వేదికగా జరిగిన మూడు మ్యాచ్‌ల్లోనూ టీమిండియానే విజయం సాధించి ఆఫ్గన్‌ను క్లీన్‌స్వీప్ చేసింది. శతకంతో చెలరేగిన ఓపెనర్ అభిషేక్ శర్మకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది.

**'వచ్చామా.. కసితీరా కొట్టామా.. వెళ్లామా; ఇదే నా స్టైల్'**

అఫ్గానిస్తాన్‌తో జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో భారత ఓపెనర్ అభిషేక్ శర్మ 30 బంతుల్లోనే సెంచరీ సాధించి పలు రికార్డులు బద్దలుకొట్టాడు. భారత్ తరఫున అత్యంత వేగవంతమైన సెంచరీ రికార్డును అభిషేక్ తన పేరిట లిఖించుకున్నాడు. ఇప్పటివరకు ఆ రికార్డు రోహిత్ శర్మ (35 బంతులు) పేరిట ఉండేది. ఇక మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను టీమిండియా 3-0తో ఆఫ్గన్‌ను క్లీన్‌స్వీప్ చేసింది.
ఇక మూడో టీ20 మ్యాచ్‌లో టీమిండియా 127 పరుగుల భారీ తేడాతో అఫ్గానిస్తాన్‌ను మట్టికరిపించింది. మ్యాచ్ విజయం అనంతరం 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'తో పాటు 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు అందుకున్న అభిషేక్ శర్మ తన ప్రదర్శనపై స్పందించాడు. రికార్డులు తనకు ముఖ్యం కాదని, మ్యాచ్‌లో బరిలోకి దిగితే వచ్చామా.. కసితీరా కొట్టామా.. వెళ్లామా అన్నట్లుగా తన బ్యాటింగ్ స్టైల్ ఉంటుందని అభిషేక్ తెలిపాడు. "ముందుగా ఇవాళ మ్యాచ్ చూసేందుకు వచ్చిన ప్రేక్షకుల్లో ఎవరిదైనా పుట్టినరోజు ఉంటే వారికి నా ప్రత్యేక శుభాకాంక్షలు. నేను సాధించిన సెంచరీ వారికి గిఫ్ట్ అని భావిస్తున్నా. ఇక రెండు సంవత్సరాల క్రితం, మేము ఒక నిర్దిష్ట ప్రణాళికతో ఆడి అన్ని జట్లపై ఆధిపత్యం చెలాయించాలని నిర్ణయించుకున్న విషయం నాకు బాగా గుర్తుంది. ఆ ప్రణాళిక ఒక సంవత్సరం పాటు చక్కగానే పనిచేసింది. ఈలోగా రెండు (ఇంగ్లండ్, ఐర్లాండ్) సిరీస్‌లు మాకు ప్రతికూల ఫలితాలను ఇచ్చాయి. కానీ ఒకటి రెండు చెడ్డ సిరీస్‌లు మా బ్యాటింగ్‌ను నిర్వచించలేవు. ఆడుతుంది చిన్న జట్టుతోనే, పెద్ద జట్టుతోనా అనేది పక్కనబెట్టి జట్టు విజయం కోసం మేమంతా సమిష్టి ప్రదర్శన చేశాము. ఇక నా విషయానికొస్తే ప్రతీ సిరీస్‌కు ముందు నేను అనుసరించే ప్రక్రియపైనే ఇదంతా ఆధారపడి ఉంటుందని భావిస్తున్నా. ఎవరితో ఆడుతున్నాను, బౌలర్లు ఎవరు అనే విషయాలు నాకు ప్రత్యేకం. కాబట్టి వ్యక్తిగతంగా ఒక బ్యాటర్‌గా నా దృష్టి ఎప్పుడూ బ్యాటింగ్ పవర్ ప్లేపైనే ఉంటుంది. మైదానంలో దూకుడుగా ఆడాలంటే ముందుగా సరైన ప్రిపరేషన్ అవసరం. అదే నా విజయానికి కారణం. ఆఫ్గన్‌తో టీ20 సిరీస్‌లో బ్యాటింగ్‌కు సంబంధించి పెద్దగా ప్రణాళికలంటూ ఏమీ లేవు. ఆది నుంచి వారిపై ఆధిపత్యం ప్రదర్శిస్తే జట్టుకు భారీ స్కోరు ఇవ్వగలననే అంశాన్ని మాత్రమే మైండ్‌లో పెట్టుకొని ఆడుతూ వచ్చాను. రికార్డుల గురించి పెద్దగా పట్టించుకోను. జట్టుకు అవసరమైనప్పుడు బాధ్యతాయుతంగా ఆడి పని పూర్తి చేయడంపైనే దృష్టి సారిస్తాను. కెప్టెన్, కోచ్ నుంచి మద్దతు ఉండడం వల్లే ఇదంతా సాధ్యమైంది." అని చెప్పుకొచ్చాడు. ఇక అభిషేక్ శర్మ అఫ్గానిస్తాన్‌తో మూడు మ్యాచ్‌లు ఆడి 269 స్ట్రైక్‌రేట్‌తో 229 పరుగులు సాధించాడు. ఇందులో ఒక సెంచరీ, అర్ధసెంచరీ ఉన్నాయి.




## స్పోర్ట్స్

### మెస్సీ వందో గోల్..
### సాకర్ మాంత్రికుడి ఖాతాలో 49వ ట్రోఫీ..!



ఇటీవలే అంతర్జాతీయ ఫుట్‌బాల్‌కు వీడ్కోలు పలికిన లియోనల్ మెస్సీ మరోసారి మెరిశాడు. ఇంటర్ మియామి క్లబ్ తరఫున వందో గోల్ కొట్టాడీ వెంటరన్. బుధవారం జరిగిన కాంపెయోన్స్ కప్ ఫైనల్లో మెస్సీ గోల్‌తో క్రుజ్ అజుల్‌పై 2-0తో ఇంటర్ మియామి జయభేరి మోగించింది. తమ జట్టుకు ట్రోఫీ అందించిన ఈ సాకర్ మాంత్రికుడు వ్యక్తిగతంగా 49వ ట్రోఫీని సాధించాడు. మైదానంలోకి దిగాడంటే గోల్స్‌తో రెచ్చిపోయే లియోనల్ మెస్సీ ఈసారి ఫైనల్లో చెలరేగాడు. క్యాంపెయోన్స్ కప్ టైటిల్ పోరులు క్రుజ్ అజుల్‌పై 24వ నిమిషంలో మెస్సీ సూపర్‌గా గోల్ చేశాడు. లూయిస్ సూరెజ్ అందించిన పాస్‌ను అంతే అద్భుతంగా తలతో బంతిని ప్రత్యర్థి గోల్ పోస్ట్‌లోకి పంపాడు. ఇంటర్ మియామి తరఫున మెస్సీకి ఇది వందో గోల్ కావడం విశేషం. పీఎస్‌జీ(పారిస్ సెయింట్ జర్మనీ) నుంచి 2023లో ఈ క్లబ్‌కు మారిన ఈ సాకర్ దిగ్గజం.. 115వ మ్యాచ్‌లో సెంచరీ గోల్ సాధించాడు. మొత్తంగా అతడు వచ్చాక మియామి నాలుగు ట్రోఫీలు గెలుపొందింది. కెరీర్ పరంగా వరల్డ్‌కప్, క్లబ్స్ తరఫున గెలిచిన టైటిళ్లతో కలిపి 49వ ట్రోఫీతో మెస్సీ ఎవరికీ అందనంత ఎత్తులో నిలిచాడు. తండ్రి మరణంతో కొన్ని రోజులు ఆటకు బ్రేకిచ్చి.. మళ్లీ మైదానంలో అడుగుపెట్టిన ఈ వెటరన్ ప్లేయర్ మునపటిలా గోల్స్‌తో అభిమానులను అలరిస్తున్నాడు.

**టాప్ వీళ్లే**

ప్రస్తుతం కెరీర్‌లో అత్యధిక ట్రోఫీలు సాధించిన వారి జాబితాలో లియోనల్ మెస్సీ అగ్రస్థానంలో ఉండగా.. డానీ అల్వేస్ 43 ట్రోఫీలతో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు.

1. లియోనల్ మెస్సీ(అర్జెంటీనా) -- 49 ట్రోఫీలు
2. డానీ అల్వేస్(బ్రెజిల్) -- 43 ట్రోఫీలు
3. మార్కిన్హోస్(బ్రెజిల్) -- 42 ట్రోఫీలు
4. ఆంద్రెస్ ఇనియెస్టా(స్పెయిన్)- 40 ట్రోఫీలు